జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php




సంపుటి 16 సంచిక 129 విశాఖపట్నం సోమవారం 01 జనవరి 2024 8 పేజీలు వెల : 5.00

## 'వికసిత్ భారత్' స్ఫూర్తితో ముందుకెళ్లాలి: మోడీ



న్యూఢిల్లీ : దేశం 'వికసిత్ భారత్' మరియు స్వావలంబన స్ఫూర్తితో నిండిపోయిందని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఈ స్ఫూర్తిని 2024 నూతన సంవత్సరంలో కూడా కొనసాగించాలని అన్నారు. మన్‌కీ బాత్ రేడియో ప్రసారం 108వ ఎపిసోడ్‌లో ప్రధాని మాట్లాడారు. భారతదేశం ఆత్మవిశ్వాసంతో నిండి ఉందని, వికసిత్ భారత్ మరియు స్వావలంబన స్ఫూర్తితో నిండి ఉందని మోడీ పేర్కొన్నారు. 2024లో కూడా అదే స్ఫూర్తిని కొనసాగించాలని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదంతో సహా ఈ ఏడాది భారత్ దేశం అనేక ప్రత్యేక విజయాలను సాధించిందని ప్రధాని పేర్కొన్నారు. అలాగే శారీరక మరియు మానసిక ఆరోగ్యంపై కూడా ప్రజలంతా దృష్టి సారించాలని అన్నారు. ఫిట్ ఇండియా కోసం ప్రముఖులు చేస్తున్న ప్రయత్నాలను ఈ సందర్భంగా ప్రస్తావించారు. ప్రసార సమయంలో ఇషా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సద్గురు, భారత మహిళా క్రికెట్ జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, చెస్ లెజెండ్ విశ్వనాథన్ ఆనంద్ మరియు నటుడు అక్షయ్ కుమార్ తమ ఫిట్‌నెస్ విషయాలను వివరించారు.

## నేడే పీఎస్ఎల్‌వీ-సీ58 ప్రయోగం..



శ్రీహరికోట: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ 2024 కొత్త ఏడాది తొలి రోజే పీఎస్ఎల్‌వీ-సి58 ప్రయోగం చేపట్టేందుకు కౌంట్ డౌన్ ప్రారంభమైంది.. సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ షార్ (శ్రీహరికోట)లో కౌంట్‌డౌన్ ప్రక్రియ ఆదివారం ఉదయం 8.10 గంటలకు శ్రీకారం చుట్టారు. . ఈ ప్రక్రియ 25 గంటలపాటు కొనసాగి సోమవారం ఉదయం 9.10 గంటలకు పీఎస్ఎల్‌వీ-సి58 వాహకనౌక షార్‌లోని మొదటి ప్రయోగ వేదిక నుంచి నింగిలోకి దూసుకెళ్లనుంది. ఇది ఎక్స్‌పోశాట్‌ను కక్ష్యలోకి వదిలిపెట్టిన తర్వాత పీఎస్4 10 ఇతర పేలోడ్‌లను హోస్ట్ చేయనుంది.. పీఎస్ఎల్‌వీ వాహకనౌక మనదేశానికి చెందిన ఎక్స్-రే పొలారిమీటర్ ఉపగ్రహం (ఎక్స్‌పోశాట్)ను అంతరిక్షంలోకి మోసుకెళ్లనుంది. ఎక్స్‌పోశాట్ భారతదేశం అంతరిక్ష ఆధారిత ఎక్స్-రే ఖగోళ శాస్త్రంలో సంచలనాత్మక పురోగతికి నాంది కానుంది. ఇమేజింగ్, టైం-డొమైన్ అధ్యయనాలు, స్పెక్ట్రోస్కోపీపై ప్రధానంగా దృష్టి సారించిన మునుపటి మిషన్ల మాదిరిగా కాకుండా.. ఎక్స్-రే ఖగోళ శాస్త్రానికి ఒక కొత్త కోణాన్ని పరిచయం చేస్తూ, ఎక్స్-రే మూలాలను అన్వేషించడం ఎక్స్‌పోశాట్ లక్ష్యం. ఈ ఉపగ్రహ జీవితకాలం అయిదేళ్లు. పీఎస్ఎల్‌వీ చివరి దశ మరో పది పరికరాలను అంతరిక్షానికి మోసుకెళ్లనుంది. దీనికి పీఎస్ఎల్‌వీ ఆర్బిటల్ ఎక్స్‌పెరిమెంటల్ మాడ్యూల్ (పీవోఈఎం) అని నామకరణం చేశారు.

## తెలుగు ప్రజలకు సీఎం జగన్ నూతన సంవత్సర శుభాకాంక్షలు



అమరావతి: కొత్త ఏడాది 2024లోకి అడుగు పెడుతున్న నేపథ్యంలో నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. 2024 సంవత్సరంలో ప్రతి ఇంటా ఆనందాలు, అభివృద్ధి కాంతులు వెల్లివిరియాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.రాష్ట్ర ప్రజలతో పాటు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలన్న సీఎం జగన్ అన్ని ప్రాంతాలు, అన్ని సామాజిక వర్గాలు సుస్థిరమైన అభివృద్ధి పథంలో ప్రయాణించేలా కృషి చేస్తున్న ప్రభుత్వానికి, రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరికీ దైవానుగ్రహం సంపూర్ణంగా లభించాలని కోరుకుంటున్నట్లు వెల్లడించారు.

## ఢిల్లీలో 400కి చేరిన వాయు నాణ్యతా ప్రమాణం



న్యూఢిల్లీ : ఢిల్లీలో గాలి కాలుష్యం మరోసారి తీవ్రస్థాయికి చేరింది. దీంతో ప్రజలు శ్వాస పీల్చేందుకు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. శనివారం మరోసారి వాయు నాణ్యతా ప్రమాణం (ఎక్యూఐ) 400కి చేరుకుంది. పెరుగుతున్న చలితో, ఉష్ణోగ్రతలతో నిరంతర ఎక్యూఐలో క్షీణత కనిపిస్తుంది. దట్టమైన పొగమంచు కమ్మేస్తోంది. మరో మూడు రోజుల పాటు ప్రమాదకర పరిస్థితులు కొనసాగే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండి) హెచ్చరించింది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ప్రకారం.. ఢిల్లీలో 24 గంటల సగటు ఎక్యూఐ శనివారం 401 కి చేరుకుంది. ఇది 'డేంజర్' జోన్‌లో ఉంది. సాయంత్రం 4 గంటలకు, ఎక్యూఐ 'చాలా పేలవమైన' స్థాయికి చేరుకుంది. శుక్రవారం సాయంత్రం 4 గంటలకు 382 (వెరీ పూర్), గురువారం 358 (వెరీ పూర్) గా ఉంది. నూతన సంవత్సర వేడుకల్లో బాణా సంచా పేల్చడంతో 400 దాటే ప్రమాదం ఉందని వాతావారణ శాఖ అధికారి ఒకరు తెలిపారు. గత రెండు రోజులుగా నగరంలో పగటి ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టడమే గాలి నాణ్యత లోపానికి కారణమని అన్నారు. డిసెంబరు 31 నుండి జనవరి 2 వరకు ఢిల్లీలోని గాలి నాణ్యత 'వెరీ పూర్' కేటగిరీలోనే ఉండే అవకాశం ఉందని కేంద్ర ప్రభుత్వ 'ఎర్లీ వార్నింగ్ సిస్టమ్' పేర్కొంది. గత ఐదు రోజులుగా ఢిల్లీని చుట్టుముట్టిన దట్టమైన పొగమంచు కారణంగా విమానాలు, రైళ్లు సేవలు ఆలస్యమయ్యాయి. నగరంలో శనివారం తీవ్రమైన పొగమంచు నమోదైంది. శనివారం సఫ్దర్‌జంగ్‌లో 200 మీటర్ల వద్ద అత్యల్ప దృశ్యమాన్యత (విజిబిలిటీ ) నమోదైందని, పాలెం వద్ద మరింత 500 మీటర్ల కంటే తక్కువగా ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది.

## ఏపీలో దూకుడు పెంచిన కాంగ్రెస్..

### కొత్త ఏడాది నయా జోష్ వస్తుందట



అమరావతి: రాజకీయాలు ఎప్పటికప్పుడు మారుతుంటాయి. ఒకప్పుడు ఏపీలో ఓ వెలుగువెలిగిన కాంగ్రెస్.. అక్కడ పాతాళానికి పడిపోయిన పరిస్థితి. ఏపీలో కాంగ్రెస్ మళ్లీ కోలుకుంటుందా ? అనే సందేహాల వ్యక్తమవుతున్న వేళ.. పరిస్థితి మారుతుందన్న ధీమా ఆ పార్టీ నేతలు వ్యక్తం చేస్తున్నారు. కొత్త ఏడాది ఏపీ రాజకీయాలు మారతాయని.. ఏపీలో తాము బలపడతామని కాంగ్రెస్ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇందుకోసం ఆ పార్టీ రోడ్ మ్యాప్ కూడా రెడీ చేసుకున్నట్లు కనిపిస్తోంది. కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు వైఎస్ షర్మిల సిద్ధమయ్యారని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ఆమె చేరికతో రాష్ట్రంలో పార్టీ బలపడుతుందని గట్టిగా నమ్ముతున్నారు. ఏపీలో అమరావతి, పోలవరం, విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ అంశాలపై సభలు ఏర్పాటు చేస్తామని కేంద్ర మాజీమంత్రి జేడీ శీలం తెలిపారు. ఏపీలో కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇస్తే అభివృద్ధి అంటే చూపిస్తామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి తిరిగి పార్టీలోకి వస్తే స్వాగతిస్తామని తెలిపారు. మొత్తానికి ఎన్నికల వేళ ఏపీ రాజకీయాల్లో దూకుడు ప్రదర్శిస్తున్న కాంగ్రెస్.. అందుకు తగ్గ ఫలితాలు అందుకుంటుందా ? అన్న చర్చ రాజకీయవర్గాల్లో జరుగుతోంది.

## ప్రధాని 'క్రూరత్వం' బాధ కలిగించింది : రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ : రెజ్లర్లపై ప్రధాని మోడీ క్రూరంగా వ్యవహరిస్తున్నారని ఆదివారం కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు. ప్రధాని దేశ సంరక్షకుడని, రెజ్లర్ల పట్ల ఆయన ఈ విధంగా క్రూరత్వం చూపడం బాధ కలిగించిందని అన్నారు. రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డబ్ల్యుఎఫ్ఐ) మాజీ అధ్యక్షుడు, బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్‌పై కఠిన చర్యలు తీసుకోకపోవడాన్ని నిరసిస్తూ ప్రముఖ రెజ్లర్ వినేష్ ఫోగాట్ ఖేల్ రత్న, అర్జున అవార్డులను కర్తవ్యపథ్‌లోని పేవ్‌మెంట్‌పై విడిచిపెట్టిన సంగతి తెలిసిందే. తన పతకాలను ప్రధానికి అందించేందుకు వినేష్ ఫోగాట్ బయలుదేరిన వీడియోను పోస్ట్ చేస్తూ రాహుల్ స్పందించారు. 'దేశంలోని ప్రతి కూతురికి ఆత్మ గౌరవమే మొదటి ప్రాధాన్యం. ఆ తర్వాతే ఏదైనా పతకం, గౌరవం వస్తాయి. ఈ ధీర వనితల కన్నీళ్ల కంటే 'బాహుబలి'గా ప్రకటించుకునే వారి నుంచి కలిగే రాజకీయ ప్రయోజనాలు ఎక్కువయ్యా యా? యావత్ దేశానికి ప్రధానమంత్రి సంరక్షకుడు. ఆయన వైపు నుండి ఇటువంటి క్రూరత్వం చూస్తుంటే బాధ కలుగుతోంది' అని ఎక్స్‌లో పేర్కొన్నారు. తనకు వచ్చిన ఖేల్‌రత్న, అర్జున అవార్డులను వెనక్కి ఇచ్చేయాలని నిర్ణయించుకున్న వినేశ్ ఫొగాట్.. వాటిని ప్రధాని మోడీకి అందజేసేందుకు శనివారం కర్తవ్యపథ్ వెళ్లారు.

## కాశ్మీర్ వేర్పాటువాద సంస్థ తెహ్రీక్ -ఎ-హురియత్‌పై కేంద్రం నిషేధం



న్యూఢిల్లీ : జమ్ము కాశ్మీర్ వేర్పాటువాద సంస్థ తెహ్రీక్-ఎ-హురియత్ (టిఇహెచ్) కేంద్ర ప్రభుత్వం ఆదివారం నిషేధం విధించింది. జమ్ముకాశ్మీర్‌లో వేర్పాటువాదానికి ఆజ్యం పోసేందుకు ఈ సంస్థ కేంద్రపాలిత ప్రాంతంలో ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోందని, భారత్‌కు వ్యతిరేకంగా ప్రచారాన్ని, తీవ్రవాద కార్యకలాపాలను కొనసాగిస్తున్నట్లు గుర్తించినట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. ఉగ్రవాదంపై ప్రధాని మోడీ అనుసరిస్తున్న 'జీరో టోలరెన్స్' పాలసీ ప్రకారం.. భారత వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తి లేదా సంస్థనైనా అడ్డుకుంటామని అన్నారు. "చట్టవ్యతిరేక కార్యకలాపాల (నివారణ) చట్టం కింద తెహ్రీక్-ఎ-హురియత్ జెకెను చట్టవిరుద్ధ సంఘంగా ప్రకటించారు. భారత్ నుండి జమ్ముకాశ్మీర్‌ను వేరు చేసి ఇస్లామిక్ పాలనను స్థాపించేందుకు ఈ సంస్థ నిషేధిత కార్యకలాపాలలో పాల్గొంటోంది" అని అమిత్‌షా ఎక్స్‌లో పేర్కొన్నారు. టిఇహెచ్‌కి గతంలో వేర్పాటు వాద నేత సయ్యద్ అలీ షా గిలానీ నాయకత్వం వహించారు. ఆయన మృతి అనంతరం మసరత్ ఆలం భట్ బాధ్యతలు చేపట్టారు. భట్‌పై భారత వ్యతిరేకి మరియు పాకిస్థాన్ అనుకూల ప్రచారాలను చేపడుతున్నట్లు అతనిపై ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం భట్ జైలులో ఉన్నాడు. అతని పార్టీ ముస్లిం లీగ్ ఆఫ్ జమ్ముకాశ్మీర్‌ను డిసెంబర్ 27న కేంద్రం నిషేధిత సంస్థగా ప్రకటించిన సంగతి తెలిసిందే.

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్
SNEHA MACS
SNEHA CLUB
(Regd. No.AMC/VSP/DCO/2008/2446 Dated 07-03-2008)
SNEHA GROUP OF ORGANISATIONS SNEHA CLUB 23 YEARS CELEBRATIONS

BENEFITS
- Safe and confidential
- High rate of Interest On Deposits
- No Income Tax deduction on Interest Payment
- Financial growth to all
- Support Your Business
- Easy Sanction of loan to share holders
- Dividend paid to the Share holders (since 10 Years)

Schedule of Interest Rates on Fixed & R.D.Accounts

| Term | | General | Senior Citizens |
|---|---|---|---|
| 91 Days | - 179 Days | 8.25% | 8.75% |
| 180 Days | - 1 Year | 9.25% | 9.75% |
| 1Year | - 2 Years | 10.25% | 10.50% |
| 2 Years | - 3 Years | 10.50% | 10.75% |
| 3 Years | - 5 Years | 11.00% | 11.50% |
| Above 5 Years | | 12.00% | 12.50% |
| Saving Bank A/C | | 5.00% | 5.00% |
| Recurring deposit | | 6.00% | 6.50% |

Money Multiplier Scheme
Your valuable money is Double in 7 Years
Minimum 10,000/- and above

SPS
సంవత్సరానికి 11.00%వడ్డీ ఇవ్వబడును. మీ డిపాజిట్ పై లభించే వడ్డీ
రూ. 1,00,000/- రూ. 11,000/-
రూ. 5,00,000/- రూ. 55.000/-
రూ. 10,00,000/- రూ. 1,10,000/- *షరతులు వర్తిస్తాయి

ఆంధ్రప్రదేశ్ : విశాఖపట్నం : 0891-2791205,9246663046,7660027696 చింతలపూడి : 7660027675
తెలంగాణ : హైదరాబాద్ : 040-23233989, 7660027682 పొన్నూరు : 9618444604
ఆంధ్రప్రదేశ్ : డోర్.నెం.50-61-3, సీతంపేట, రాజేంద్రనగర్, విశాఖపట్నం-530016
తెలంగాణ : డోర్.నెం. 6-29÷3,మూడవ అంతస్తు , దౌలత్‌ప్లాజ, లక్డీకాపూల్, హైదరాబాద్-500 004.
E-mail:snehamacsltd@gmail.com

# ఆటపాటలతో అంగన్‌వాడీల నిరసన









అమరావతి: సిఎం వైఎస్ జగన్ ప్రతిపక్ష నేతగా ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ 20రోజులుగా అనేక రూపాల్లో అంగన్‌వాడీ కార్యకర్తలు నిరసన తెలుపుతున్నప్పటికీ ప్రభుత్వం కనికరించకపోతే పోరును ఉధృతం చేస్తామని అంగన్‌వాడీ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీక్షా శిబిరం వద్ద కార్మికులు ఆటపాటలతో నిరసన వ్యక్తం చేస్తున్నారు.

ప్రకాశం జిల్లా మార్కాపురంలో ఆటలు ఆడుతూ అంగన్వాడీల నిరసన

డా.బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా – రామచంద్రపురం : ఉరితాళ్లు వేసుకుని వినూత్న రీతిలో నిరసన

అల్లూరి–రాజవొమ్మంగి : తమ సమస్యలు పరిష్కరించాలంటూ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం ఆధ్వర్యంలో ఆదివారం రాజవొమ్మంగిలో స్థానిక అల్లూరి జంక్షన్ వద్ద రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. మానవహారం చేపట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తొలిత అంగన్వాడీలు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఆదివారం అంగన్వాడీల సమ్మె 20వ రోజు కొనసాగించారు. కార్మిక సంఘ గీతాలకు అంగన్వాడీలు రహదారిపై లయబద్ధంగా కోలాటం, దింశా నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా వాహనాలు చాలా సేపు నిలిచిపోయాయి, అంగన్వాడీలు చేస్తున్న ఉద్యమానికి నిరీక్షించిన గ్రామస్తులు విసుకు చెందకుండా వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడి ప్రాజెక్టు నాయకులు కె వెంకటలక్ష్మి, సిహెచ్ కుమారి,సిఐటియు జిల్లా నాయకులు పి రామరాజు,సీపీఎం నాయకులు జర్తా రాజు లు మాట్లాడుతూ, 2019 ఎన్నికల సమయంలో పాదయాత్రలో ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన హామీలు నెరవేర్చమని, తెలంగాణలో కన్నా అదనంగా వెయ్యి రూపాయల ఇస్తామని చేసిన హామీలు నెరవేర్చమంటే సమ్మెలో ఉండగా దౌర్జన్యంగా అంగనవాడిలపై దాడులు చేయడం సమంజసం కాదన్నారు,అక్రమ అరెస్టులను, దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. అంగన్వాడీలపై దాడులును పిరికి బంధ చర్యగా అభివర్ణించారు, కనీస వేతనం అమలు చేయాలని,తెలంగాణ కంటే అదనంగా వెయ్యి రూపాయలు ఇచ్చి రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మాట తప్పకుండా నిలబెట్టుకోవాలన్నారు. పలువురు అంగన్వాడి నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు ఎల్ సత్యవతి, నూకరత్నం, కె లక్ష్మి, చిన్నమ్మలు, రమణి, రమణ, రత్నం, రాజేశ్వరి, మంగ, రాధ, ఎర్రయ్యమ్మ పెద్ద సంఖ్యలో అంగన్వాడీలు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు అమరావతి జెఎసి మద్దతు

అమరావతి : అంగన్వాడి కార్యకర్తలు, సహాయకులు చేస్తున్న సమ్మెకు అమరావతి జేఏసీ నాయకులు పువ్వాడ సుధాకరరావు, అమరావతి బహుజన ఐకాస కన్వీనర్ పోతుల బాలకోటయ్య ఆదివారం మద్దతు తెలిపారు. స్థానిక బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద సమ్మె చేస్తున్న అంగన్వాడి కార్యకర్తలు, సహాయకుల వద్దకు వచ్చి సంఘీంభావం తెలిపారు. ఈ సందర్భంగా సుధాకరరావు,పోతుల బాల కోటయ్య మాట్లాడుతూ, అమరావతి ఉద్యమానికి అండగా ఉన్న అంగన్వాడీలకు అమరావతి జెఎసి, బహుజన ఐకాసా మద్దతుగా ఉంటాయని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అమరావతి ఉద్యమంపై వ్యవహరిస్తున్న నిర్లక్ష్య వైఖరినే అంగన్వాడీల సమ్మె పట్ల ప్రదర్శిస్తోందని అన్నారు. 1475 రోజులుగా రాజధాని రైతులు,మహిళలు ఉద్యమం చేస్తుంటే జగన్ మోహన్ రెడ్డి ఒక్కసారి కూడా చర్చించలేదని అన్నారు. ప్రభుత్వం మొండి వైఖరి కారణంగానే అంగన్వాడీలు గత్యంతరం లేక ఉద్యమ బాట పట్టాల్సి వచ్చిందన్నారు. 20 రోజులుగా సమ్మె జరుగుతుంటే చర్చించి పరిష్కరించాలనే ఇంగితం ప్రభుత్వానికి లేదా..అని నిలదీశారు. అంగన్వాడీలతో కలిసి ప్రత్యక్ష పోరాటానికైనా తాము సిద్ధమని చెప్పారు. కార్యక్రమంలో సిఐటియు రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం భాగ్యరాజు, ఏపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శి స్వర్ణ లత, కరిమూన్, అన్నామణి,రజనీ,రైతు కంచర్ల గాంధీ పాల్గొన్నారు.

ఐక్యంగా.. సంఖ్యగా అంగన్వాడీల సమ్మె

అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు : అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారానికి 20వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా అంగన్వాడీలో 20వ అంకె ఆకారంలో మానవహారం ఏర్పాటు చేసి నిరసన తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు, సిహెచ్ చంద్రశేఖర్. ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు పి .జాన ప్రసాద్, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్ యూనియన్, సిఐటియు అనుబంధం, ప్రాజెక్టు, గౌరవ అధ్యక్షులు, వనజ కుమారి , అధ్యక్షురాలు, రమాదేవి, వర్కింగ్ ప్రెసిడెంట్, రాధా కుమారి, మండల కార్యదర్శి జి. పద్మావతి, వెన్నెల,దుర్గ, శిరీష, లీలావతి, జయకుమారి, సుజాత, మునీంద్ర, ఈశ్వరమ్మ, కుమారి, నాగరాణి, వాణి, స్వర్ణలత, గీత, సురేఖ, కళ, రెడ్డమ్మ, రోజా, చెంచులక్ష్మి, బేబీ, సునీత, ఏఐటీయూసీ నాయకులు సరోజ నిర్మల నాగమణి తదితరులు పాల్గొన్నారు.

20వ రోజుకు చేరిన అంగన్వాడీల సమ్మె

కర్నూల్ జిల్లా –కోడుమూరు : అంగన్వాడి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీలు చేస్తున్నసమ్మె 20వ రోజుకు చేరిన సందర్భంగా అంగన్వాడీలు అమ్మవారికి పూనకం



వచ్చిన రీతిలో నిరసన తెలియజేశారు ఒక కార్యకర్త అమ్మవారి రూపంలో తన జట్టు విరబూచుకొని తోటి కార్యకర్తలు తమ సమస్యలు పరిష్కరించాలని వేపాకు చేత పట్టుకుని జగన్మోహన్ రెడ్డికి మంచి బుద్ధి ఆ అమ్మవారు ప్రసాదించాలని అమ్మవారి రూపంలో ఉన్నటువంటి కార్యకర్తను అడిగారు నాయకులు .గఫూర్మియా వీరన్న .మాట్లాడుతూ 2023 సంవత్సరం ఈరోజుతో ముగిసిపోతుంది ఉదయం తెల్లారేసరికి తెల్లవారుజామున 12 గంటలకి 2024 వ నూతన సంవత్సరం రాబోతున్నది 23 సంవత్సరం ఎలా ముగిసిందో అంగన్వాడీల సమస్యల పరిష్కరించకపోతే 24 వ సంవత్సరంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కూడా అలాగే ముగిసిపోతుందని అంగన్వాడీ నాయకురాలు విజయభారతి .సూలమ్మ విమర్శించారు గత 20 రోజుల నుండి అంగన్వాడీలు తమ జీతాలు పెంచమని పిల్లాపాపలను వదిలిపెట్టి రోడ్లమీద ఆందోళన చేస్తుంటే కనీసం ఈ ప్రభుత్వం మహిళలని కూడా చూడకుండా దుర్మార్గంగా మహిళలపై వివక్షత చూపిస్తూ కాలం గడుపుతున్నది జగన్మోహన్ రెడ్డికి ఒకపక్క ప్రభుత్వం పడిపోతుంది అనే భయం ఉన్నా వేకపోతం గంభీరంలాగా అంగన్వాడీల సమస్యలు పరిష్కరించడానికి అహంకారంతో ఉన్నాడు సంబంధిత మంత్రి మహిళ అయ్యిండి కూడా యూనియన్ నాయకులను తీసుకొని ముఖ్యమంత్రి దగ్గర కూర్చొని సమస్యలను పరిష్కరించడంలో చాలా విఫలమైపోయారు ఎందుకంటే ఆమె సీటు ఉంటుందో లేదో అని భయాందోళనలో ఉన్నది ప్రజా ప్రతినిదులందరు వారి సీట్ల పైన వారికి నమ్మకం లేదు. ఇక రాష్ట్ర ప్రజల గురించి .కార్మికుల గురించి .రైతుల గురించి పేదల గురించి పట్టించుకునే పరిస్థితిలో ఎక్కడ ఉన్నారు ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అంగన్వాడీలకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చి వెంటనే జీతాలు పెంచాలని వారి డిమాండ్ చేశారు అవసరమైతే ఒకటవ తేదీ నుండి ప్రత్యక్ష కార్యాచరణ రూపంలో ఆందోళన చాలా ఉధృతంగా ఉంటుంది రాష్ట్ర ప్రభుత్వం సూపర్వైజర్లను ఉసిగొలిపి పేద అంగన్వాడి కార్యకర్తలను జీతాలు ఇప్పిస్తాము డ్యూటీలకు రండి అని మభ్యపెడుతున్నారు యూనియన్ గా మేము హెచ్చరిస్తున్నాం సూపర్వైజర్లు గాని మరి ఇతర ఏ అధికారులైనా సరే అంగన్వాడి హెల్పర్లను కానీ టీచర్లను గాని భయభ్రాంతుల గురిచేసి ఇబ్బంది పెడితే అధికారులు అని కూడా చూడకుండా కార్యక్రమం లో ఉంటాం ఇదే మా హెచ్చరిక దయచేసి అధికారులు చేసే ప్రయత్నం ప్రభుత్వం తో చేసి మా సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తే సంతోషంగా విధుల్లోకి హాజరు కావడానికి అంగన్వాడీలకు ఎలాంటి అభ్యంతరం లేదు ఈ కార్యక్రమంలో అంగన్వాడి నాయకురాలు .అరుణ భాగ్యమ్మ .రజియా ఫాతిమా .హైమావతి మండలంలోని అంగన్వాడి కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మల్లో అంగన్వాడీ కార్యకర్తలు నిరసన శిబిరం వద్ద కోలాటం డాన్స్ తో నిరసన వ్యక్తం చేశారు.

కొనసాగుతున్న అంగన్వాడి నిరవధిక దీక్ష.

కాకినాడ –రౌతులపూడి : తమ డిమాండ్లు పరిష్కరించాలని గత కొన్ని రోజులుగా అంగన్వాడీ టీచర్లు. సహాయకులు చేపడుతున్న నిరవధిక నిరాహార దీక్ష మండల కేంద్ర మైన రౌతులపూడి తాసిల్దార్ కార్యాలయం ముందు ఆదివారం కొనసాగింది. డిమాండ్లు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ టీచర్లు, సహాయకులు నిరాహార దీక్షలు చేపడుతున్న ప్రభుత్వం స్పందించకపోవడంపై అంగన్వాడి టీచర్లు సహాయకులు మండిపడుతున్నారు . ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించకపోతే




ఉద్యమం తీవ్రతం చేస్తామని అంగన్వాడి యూనియన్ నాయకులు రాజేశ్వరి. రత్నకుమారి తెలిపారు.

అంగన్వాడీల సమ్మెకు మాజీ ఎమ్మెల్సీ అంగర సంఘీభావం

పశ్చిమ గోదావరి జిల్లా – పాలకొల్లు : పనికి తగ్గ వేతనం ఇవ్వాలని అంగన్వాడీలు చేస్తున్న సమ్మె ఆదివారం 20వ రోజుకు చేరింది. అంగన్వాడీలం ఆట పాటలతో ప్రభుత్వంకు వ్యతిరేకంగా పాటలు పాడారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీ శిబిరం వద్దకు మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ వచ్చి సంఘీభావం తెలిపారు. అమ్మ తరువాత అమ్మ వలె లాలిస్తున్న అంగన్వాడీలకు పనికి తగ్గ వేతనం ఇవ్వాలని డిమాండ్ న్యాయం అని అన్నారు. ఇంకా సిఐటియు మండల కార్యదర్శి జవ్వాది శ్రీనివాస్ పాల్గొన్నారు.

కోనసీమ జిల్లా ముమ్మిడివరం జాతీయ రహదారి 216 పై క్రికెట్ ఆడి సమస్యలు పరిష్కరించాలంటూ నిరసన వ్యక్తం చేసిన ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్ వాడీలు, వీరికి మద్దతు తెలిపిన సిఐటియు జిల్లా కార్యదర్శి జి దుర్గా ప్రసాద్

ఉరితాళ్లు వేసుకుని వినూత్న రీతిలో నిరసన

20వ రోజుకు అంగన్వాడీల సమ్మె

డా.బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా – రామచంద్రపురం : తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలంటూ అంగన్వాడి వర్కర్లు చేస్తున్న నిరవదిక సమ్మె ఆదివారం 20వ రోజుకు చేరుకుంది. తమ సమస్యలు పరిష్కరించాలంటూ నిరసన వ్యక్తం చేసిన అంగన్వాడీ వర్కర్లు ఉరి తాళ్లు బిగించుకుని వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. సుమారు 20 మంది ఉరితాడు బిగించుకుని ఉదయం నుండి సాయంత్రం వరకు వాటికి వేల పడుతున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూకల బలరాం మాట్లాడుతూ ప్రభుత్వం ఇ ప్పటికైనా అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని 20 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం దారుణం అన్నారు. అటు గ్రామాల్లోనూ అంగన్వాడి సెంటర్లో తేరుచు కోక పోవడం తో చిన్నారులు, బాలింతలు గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం కోసం ఎదురుచూస్తున్నారని, వెంటనే సమస్యలు పరిష్కరించి అంగన్వాడి వర్కర్లను విధుల్లోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అంగన్వాడి యూనియన్ నాయకులు దుర్గ మాట్లాడుతూ ప్రభుత్వం సమ్మె పట్ల ఉదాసీనంగా వ్యవహరిస్తుందని సీఎం జగన్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని వెంటనే జీతాలు పెంచి సమ్మెను విరమింప చేయాలని కోరారు. కార్యక్రమంలో రామచంద్రపురం పట్టణం కే గంగవరం రామచంద్రపురం రూరల్ మండలం నుండి సుమారు నాలుగు వందల మంది అంగన్వాడి వర్కర్లు ఆయాలు సన్నలో పాల్గొన్నారు.

20వ రోజుకు చేరిన అంగన్వాడీల నిరవధిక సమ్మె

తూర్పు గోదావరి జిల్లా –గోకవరం : మండల కేంద్రమైన గోకవరం తాసిల్దార్ కార్యాలయం సమీపంలో అంగన్వాడీల అపరిస్కృత సమస్యలపై నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెఆదివారానికి 20వ రోజులకు చేరింది. ఈ సమ్మెలో సుమారు 150 మంది అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి యూనియన్ నాయకులు మాట్లాడుతూ గత 20 రోజులుగా అంగనవాడి సమస్యలపై సమ్మె చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వంలో ఎటువంటి స్పందనలేదని ఆర్థికపరమైన జీతాల సమస్యను, గ్రాడ్యుటి సమస్యను తీర్చకుండా తూతూ మంత్రంగా చర్చలు జరిపి, నిరంకుశ ధోరణిగా వ్యవహారిస్తుందని తెలిపారు. సీఎం జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీని, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం మేము అడుగుతున్నాం తప్ప ఆదనంగా మాకు ఏమీ ఇవ్వమని అడగడం లేదని తెలిపారు. పాదయాత్ర చేసేటప్పుడు అంగన్వాడి అక్క చెల్లెమ్మలు గుర్తున్నారని, అధికారం వచ్చిన తర్వాత అక్క చెల్లెమ్మలు గుర్తుకు రావడం లేదని ఆరోపించారు. సీఎం జగన్ మాకు ఇస్తానన్న హామీలు ఇచ్చే వరకు ఈ సమ్మె ఆపేది లేదని తెలిపారు. ఈ సమ్మెను రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉద్రిక్తత చేస్తామన్నారు. ఒక్క వైసీపీ ప్రభుత్వం తప్ప అన్నిరాజకీయ పార్టీలు, అన్ని కార్మిక సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు మాకు మద్దతుగా నిలిచాయని వారు తెలిపారు. రాబోయే కాలంలో అంగన్వాడీల సత్తా ఏంటో చూపిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో అంగన్వాడీలు పాల్గొన్నారు.

అనంతపురం జిల్లాలో ముదిగుబ్బ స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు నృత్యాలు, నిరసన తెలిపారు. ప్రజాశక్తి పేపర్ చదువుతూ..అంగన్వాడీల రాష్ట్ర వ్యాప్తంగా భాగంగా 19వ రోజు ఆదివారం ఏలూరు కలెక్టరేట్ వద్ద రోడ్డుపై పొర్లు దండాలు పెట్టి తమ నిరసన తెలియజేసిన అంగన్వాడీలు.

ఏలూరు : చింతలపూడి పట్టణంలో ఫైర్ స్టేషన్ వద్ద అంగన్ వాడీల సమ్మెలో 20వ రోజు భాగంగా వినుత్న నిరసన తెలుపున్న వైనం,20వ రోజు కారంచేడు మండల కార్యాలయం వద్ద సమ్మెలో భాగంగా ఆదివారం రోజు ఆందోళన చేస్తున్న కారంచేడు మండల అంగన్వాడీ కార్యకర్తలు

కబడ్డీ ఆడీ నిరసన..20వ రోజుకి చేరిన సమ్మె

విజయనగరం టౌన్ : అంగన్వాడీలు చేపట్టిన సమ్మె ఆదివారం నాటికి 20వ రోజుకి చేరుకుంది. సమ్మెలో భాగంగా జిల్లా కలెక్టరేట్ ఎదుట చేపట్టిన నిరవధిక దీక్ష శిబిరం వద్ద కబడ్డీ ఆడి నిరసన వ్యక్తం చేశారు. కబడ్డీ లో వేతనాలు పెంచాలని, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ అమలు చెయ్యాలని కూత పెట్టారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బి పైడిరాజు మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీలు సహనాన్ని పరీక్షిస్తుందని, మహిళలు ఆగ్రహానికి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం గురి కావోద్దని హెచ్చరించారు. మా న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతుంటే సమస్యలు పరిష్కారం చేయకపోగా బెదిరింపులకు పాల్పడటం సరైంది కాదన్నారు. మేము తాటాకు చప్పులకు భయపడేది లేదని, మా సమస్యలు పరిష్కారం చేసి మా వేతనాలు పెంచే వరకు ఉద్యమం కొనసాగుతుందన్నారు. ప్రభుత్వం దిగిరాకుంటే దిగి వచ్చే వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సుశీల, రాధ, ఉష, కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

కడప–జమ్మలమడుగు పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం ఎదురుగా ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మహిళలు ఆటపాటలతో నిరసన వ్యక్తం చేస్తున్నారు.

పశ్చిమ గోదావరి జిల్లాలో అంగన్వాడీల ఆటపాటలు.. చిత్తూరు గాంధీ విగ్రహం ఎదుట అంగన్వాడీల ధర్నా.

## నిభంధనలు అతిక్రమిస్తే చర్యలు

యస్.ఐ, మల్లికార్జున రెడ్డి



పోరుమామిళ్ల: ప్రజాపాలన ప్రతినిధి: నూతన సంవత్సర వేడుకల సందర్భంగా నిభంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని పోరుమామిళ్ల యస్.ఐ, మల్లికార్జున రెడ్డి వెల్లడించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణం మధ్య నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని సూచించారు. ప్రత్యేకంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లు వాహనాలు నడపడం చేయరాదని స్పష్టం చేశారు. అంతేకాకుండా బహిరంగ ప్రదేశాల్లో ప్రజలకు ఇబ్బందికరంగా కేక్ కటింగ్ తదితర పనులు చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే డ్రంకన్ డ్రైవ్ కేసులు కూడా నమోదు చేస్తామని యస్.ఐ, మల్లికార్జున రెడ్డి వివరించారు. నూతన సంవత్సర వేడుకలు తమ కుటుంబ సభ్యుల మధ్య సంతోషంగా జరుపుకోవాలని కోరారు.

## బోయింగ్ విమానాల నిర్వహణపై అప్రమత్తమైన భారత్




న్యూఢిల్లీ : కొత్తగా నిర్మించిన బోయింగ్ 737 మ్యాక్స్ ప్యాసింజర్ ఎయిర్ క్రాఫ్ట్‌లలో లూజ్ బోల్ట్ హెచ్చరికల నేపథ్యంలో భారత్ అప్రమత్తమైంది. ఈ విమానాలను నిర్వహించే ఆకాశ ఎయిర్, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, స్పైస్‌జెట్‌లతో సంప్రదింపులు జరుపుతున్నట్లు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ) ఆదివారం ప్రకటించింది. అమెరికాలోని ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్, బోయింగ్‌తో తాము టచ్‌లో ఉన్నామని, బోల్టులను సరి చూస్తున్నట్లు వెల్లడించింది. ”విమానంలో ఏదైనా సమస్య తలెత్తినప్పుడు సర్వీస్ ఆపరేటర్లు సూచనలు జారీ చేస్తారు. ఈ విషయంలో బోయింగ్, ఎఫ్ఏఏతో సంప్రదింపులు జరుపుతున్నాం. సమస్య నివారణకు బోయింగ్ చెప్పిన చర్యలను విమానాల ఆపరేటర్లు చేపడతారు” అని డిజిసిఎ ఓ ప్రకటనలో తెలిపింది. భద్రతకు అత్యధిక ప్రాధాన్యమిచ్చే సంస్థ తమదని ఆకాశ ప్రతినిధి వెల్లడించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని అపరేటర్‌ల మాదిరిగానే అత్యున్నత భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా, తయారీదారు లేదా రెగ్యులేటర్ సిఫారసు చేసిన తనిఖీలు మరియు విధానాలను అనుసరిస్తుందని తెలిపారు. అన్ని ఎయిర్‌లైన్ ఆపరేటర్లకు బోయింగ్ గ్లోబల్ సిఫారసుల ప్రకారం..అన్ని సూచనలను తాము ఎయిర్ ఇండియా ప్రతినిధి పేర్కొన్నారు. ఈ పరిణామాలు తమ సంస్థ కార్యకలాపాలపై ఎలాంటి ప్రభావం చూపవని స్పైస్ జెట్ ప్రతినిధి వెల్లడించారు.

## బాలికలు విద్యావంతులైతేనే సమాజం అభివృద్ధి చెందుతుంది: మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణరావు...

మచిలీపట్నం: డిసెంబర్ 31, ప్రజాపాలన : బాలికలు ఉన్నత విద్యావంతులైతేనే సమాజం అభివృద్ధి చెందుతుందని మాజీ ఎంపీ, హిందూ కళాశాలల అనుబంధ సంస్థల అభివృద్ధి కమిటీ చైర్మన్, కొనకళ్ళ నారాయణరావు అన్నారు. ఆదివారం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పరాశపేట లో నిర్వహిస్తున్న ఉచిత బాలికల హాస్టల్ లో పలు సేవా కార్యక్రమాలు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణరావు హాజరయ్యారు.



హాస్టల్ విద్యార్థులకు నిత్యవసర వస్తువులను బచ్చుల బోసు బాబు, మైత్రి ఫౌండేషన్ అధ్యక్షుడు, వేణు కుమార్ లు అందించారు. జిల్లా రెడ్ క్రాస్ కార్యదర్శి, శంకరరావు నబ్బులు అందజేశారు. పేద విద్యార్థులకు కావలసిన పరీక్ష ఫీజు పదివేల రూపాయలు స్టార్ కళాశాల కరస్పాండెంట్ శ్రీరామ్ అందజేశారు. సమస్త అధ్యక్షుడు కే సాయి కృష్ణ అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ... పేద బాలికలను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలన్నారు. మచిలీపట్నం న్యాయవాదుల సంఘం మాజీ అధ్యక్షుడు, లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తన ఆదాయంలో కొంత సొమ్ము బాలికలు విద్యావంతులు అయ్యేందుకు సాయం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం నగర కార్పొరేషన్ 9వ డివిజన్ కార్పొరేటర్, శ్రీవాణి, డాక్టర్ బృందావనం శ్రీనివాస చార్యులు, పద్మావతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, అనుపమ, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్, ఉల్లి రంగారావు, డైరెక్టర్, ముదిగొండ శాస్త్రి, పద్మావతి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, తలసిల దావెూదర్, న్యాయవాదుల గుమస్తాల సంఘం ప్రధాన కార్యదర్శి, పి. వి. ఫణి కుమార్, కే రాజేంద్రప్రసాద్, కావవరపు చంద్రశేఖర్ తదితరులు మాట్లాడారు, ఈ సందర్భంగా ప్రముఖ విద్యావేత్త, ప్రవాస ఆంధ్రుడు, దిట్టకవి వెంకటేశ్వరరావు ను ఘనంగా సత్కరించారు

## బాధితునికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత



జగ్గయ్యపేట డిసెంబర్ 31 ప్రజాపాలన ప్రతినిధిని యోజకవర్గంలో, పోచంపల్లి గ్రామానికి చెందిన చెరు కూరి సూర్యలక్ష్మి ఇటీవల కాలంలో మోకాళ్ళ ఆపరేష న్ చేయించుకోవడం జరిగింది. వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 70 వేల రూపాయల చెక్కును లబ్ధిదారునికి అందజేసిన రాష్ట్ర ప్రభుత్వ వి ప్,జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను.

# సమ్మె న్యాయ సమ్మతం

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు
- అంగన్‌వాడీలకు వామపక్షాల మద్దతు
- స్పందించకపోతే ప్రత్యక్ష సంఘీభావ ఆందోళనలు

అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి:

అంగన్‌వాడీ టీచర్లు, వర్కర్లు, మినీవర్కర్లు చేపట్టిన సమ్మె న్యాయసమ్మతమైందని, ప్రభుత్వం స్పందించి వారి సమస్యలు పరిష్కరించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. అంగన్‌వాడీల సమ్మె రాష్ట్ర వ్యాప్తంగా 19వ రోజూ కొనసాగింది. దీనిలో భాగంగా శనివారం విజయవాడ ధర్నా చౌక్‌లో ఏర్పాటు చేసిన దీక్షా శిబిరం వద్దకు సిపిఎం, న్యూడెమోక్రసీ, లిబరేషన్, ఆర్ఎస్‌పి నేతలు వెళ్లి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ అంగన్‌వాడీలు సమస్యలపై తాడోపేడో తేల్చుకుని, శిబిరం నుండి ఇంటికి వెళ్లాలని అన్నారు. వారు చేస్తున్న పోరాటం రాష్ట్ర ప్రజానీకానికి స్ఫూర్తిదాయకంగా ఉందని చెప్పారు అన్నిచోట్లా ఆందోళనలు పూర్తి క్రమశిక్షణతో, ప్రభుత్వానికి వణుకుపుట్టే విధంగా పట్టుదలతో, సమరశీలత్వంతో సాగుతున్నాయన్నారు. ప్రభుత్వాధినేతలు ఇప్పుడు నవరత్నాలని చెబుతున్నారని, ఇకముందు నవ అబద్ధాలు అని చెప్పాల్సివస్తుందన్నారు. 2018లో జీతం పెంచితే 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ తాను పెంచానని చెప్పడం సరికాదని, ఆయన సిఎం అయిన ఏడాది తరువాత రూ.1000 మాత్రమే పెంచారని పేర్కొన్నారు. అయినా తామే జీతాలు పెంచామని, ఎవరికీ ఏమీ తెలియదన్నట్లు అబద్ధాలు చెప్పడం సరికాదన్నారు. పైగా అంగన్‌వాడీలకు సంక్షేమ పథకాలు ఇస్తున్నామని తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఒకవేళ ఇస్తున్నదే నిజమైతే లిస్టు ప్రకటించాలని డిమాండు చేశారు. రూ.11,500 జీతం తీసుకుంటున్నారనే పేరుతో సంక్షేమ పథకాలు ఆపేశారని విమర్శించారు. పైగా ప్రభుత్వం అన్నిరకాల పనులూ అంగన్‌వాడీలతో చేయిస్తూ వేధింపులు, బెదిరింపులకు దిగుతోందన్నారు. అంగన్‌వాడీలు సమ్మె విరమించకపోతే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామంటున్నారని, అది సాధ్యంకాదని చెప్పారు. ఇప్పటి వరకూ అంగన్‌వాడీలపై ఏ ఒక్కరి ఫిర్యాదు లేదని, పైగా తల్లులకు భరోసా ఉందని తెలిపారు. అక్కాచెల్లెమ్మలపై ప్రేమ ఉందని చెబుతూ వారిని రోడ్డుపై పడేశారని అన్నారు. తప్పుడు ప్రచారాలతో సమ్మెను అణచలేరని హెచ్చరించారు. రూ.525 కోట్లతో గెస్ట్‌హౌస్ కట్టారని, అంగన్‌వాడీల జీతాలు పెంచితే రూ.400 కోట్లు మాత్రమే అవుతుందని అయినా పెంచడం లేదని పేర్కొన్నారు.

స్మార్ట్ మీటర్ల పేరుతో రూ.20 వేల కోట్ల రూపాయలు దోచిపెట్టారని అన్నారు. ఆ డబ్బులతో అందరికీ జీతాలు పెంచొచ్చని, ఆ పనిచేయకుండా అదానీకి దోచిపెడుతున్నారని విమర్శించారు. ఇటీవల జరిగిన చర్చల్లో అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేస్తామంటున్నారని, ఒకవేళ అధికారంలోకి వస్తామని నమ్మకం ఉంటే ఇప్పటి నుండే అమలు చేయొచ్చని అలా ఎందుకు చేయరని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వారి సమస్యలు పరిష్కరించాలని, సమ్మెను విరమింపజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సమ్మెకు సంఘీభావం చెబుతున్న అధికారపార్టీ ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రికి జీతాలు పెంచాలని చెప్పాలని అన్నారు. ప్రతిపక్షనేత చంద్రబాబు కూడా న్యాయం చేస్తామని చెబుతున్నారని, అది వారి ఎన్నికల ప్రణాళికలో పెట్టాలని కోరారు. అంగన్‌వాడీల విషయంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు నిర్దిష్టమైన హామీ ఇవ్వాలని డిమాండు చేశారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో వామపక్ష పార్టీల ఆధ్వర్యాన ప్రత్యక్ష సంఘీభావ ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు పొలారి మాట్లాడుతూ అంగన్‌వాడీలు చేస్తున్న డిమాండ్లలో న్యాయసమ్మతం లేనివి ఏమిటో చెప్పాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కడుపుకాలి ఆందోళన చేస్తుంటే కనీసం స్పందించని సిఎం అధికారంలో ఉండటానికి అనర్హుడని అన్నారు.

సిపిఐఎంఎల్ లిబరేషన్ నాయకులు హరినాథ్ మాట్లాడుతూ పిల్లలను కన్న బిడ్డల్లా చూసుకునే అంగన్‌వాడీలు రోడ్డెక్కితే చీమకుట్టినట్లయినా లేని ఈ ప్రభుత్వం ఒక్కక్షణం కూడా అధికారంలో ఉండకూడదని అన్నారు. ఇచ్చిన హామీని అమలు చేయమంటే దాడులకు దిగడం ఏమిటని ప్రశ్నించారు. ఆర్ఎస్‌పి నాయకులు రవికాంత్ కూడా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, డి.రమాదేవి, మంతెన సీతారాం, న్యూడెమోక్రసీ నాయకులు రవిచంద్ర, ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ, ఉపాధ్యక్షులు సుప్రజ తదితరులు పాల్గొన్నారు.

### సర్వశిక్ష శిబిరానికి మద్దతు

ధర్నాచౌక్‌లోనే ఆందోళన చేపట్టిన సర్వశిక్ష సిబ్బంది సమ్మెకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రమాదేవి, మంతెన సీతారాం తదితరులు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ సిబ్బంది చేస్తున్న సమ్మెకు పార్టీ తరుపున సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ప్రభుత్వం స్పందించే వరకూ ఆందోళన కొనసాగించాలని సూచించారు.

## బహుజన విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు



నందిగామ డిసెంబర్ 31 ప్రజా పాలన ప్రతినిధి పట్టణ పరిధిలో గాంధీ సెంటర్లో బహుజన విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా బిఎస్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చలకూర పు ష్పరాజ్ పాల్గొని కేక్ కటింగ్ చేశారుఈ సందర్బంగా ఆయన నియోజకవర్గ విద్యార్థినీ,, విద్యార్థులకు మరి యు ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, కొత్త సవంత్సరం లో విద్యార్థులు తా ము ఆశించన లక్ష్యాలు సాధించాలని, అలాగే ఇతర విద్యార్థుల సమస్యలు పరిష్కరించే దిశగా విద్యార్థి సంఘం నాయకులు కృషి చేయాలని, సమాజం లో పేదలు, మహిళలు, కార్మికులు ఎదుర్కొంటున్న స మస్యలు సాధన లో వారు నిర్వహించే ఉద్యమాలకు రానున్న రోజుల్లో అండగా వుండాలని విద్యార్థి సం ఘం నాయకులు ను కోరారు. ఈకార్యక్రమం లో బి వి ఎఫ్ జిల్లా కన్వీనర్ శ్రీ పి సూర్యం మరియు బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ ఎన్టీఆర్ జిల్లా నాయకులు మా ర్కపూడి రాహుల్, అమర్, యలమంద, శామ్యూల్, రాము తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ షిటర్ల కు కౌన్సిలింగ్ నిర్వహించిన సీఐ హనీష్



నందిగామ డిసెంబర్ 31 ప్రజా పాలన ప్రతినిధి పట్టణ పరిధిలోని రౌడీ షీటర్లకు వచ్చే మూడు నెలల్లో ఎలక్ష న్స్ జరిగే అవకాశాలు ఉన్నాయి కాబట్టి, ప్రతి రౌడీషీ టర్ కూడా ఎలాంటి తప్పుడు కార్యక్రమాలు గాని గొ డవలు గాని ఏ విధమైనటువంటి చట్ట వ్యతిరేక ప నులు చేయకుండా ఉండాలని, ఈరోజు డిసెంబర్ 31 కాబట్టి అందరూ తమ తమ ఫ్యామిలీలతో చక్కగా కొత్త సంవత్సరం వేడుకలు జరుపుకోవాలని ఎవరు కూడా అర్ధరాత్రి రోడ్లపైన తిరగ వద్దని అందరు కూ డా సత్ప్రవర్తన కలిగి ఉండాలని రౌడీ షీటర్ లకు కౌ న్సిలింగ్ ఇచ్చారు ప్రతి ఒక్కరు నూతన సంవత్సరా న్ని తమ తమ ఫ్యామిలీతో చక్కగా గడిపి చేసుకోవాలని సి హనీష్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో. ఎ స్పైదుర్గామహేశ్వరరావు, ఎస్పైపండు దొర, హెడ్ కా నిస్టేబుల్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కల్యాణ్ పై మండిపడ్డ జోగి రమేష్..



అమరావతి: గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ గృహ నిర్మాణాల భూ సేకరణలో అవినీతి జరిగినట్లు ప్రధానికి జనసేన అధినేత పవన్ కల్యాణ్ లేఖ రాయడంపై మండిపడ్డారు. తాడేపల్లిలో మంత్రి జోగి రమేష్ మీడియాతో మాట్లాడుతూ టీడీపీ అధినేత నారా చంద్రబాబు కొట్టేసిన స్కిల్ స్కాంలో పవన్ కల్యాణ్‌కు ఎంత ముట్టిందో విచారణ చేయమని తాము కూడా లెటర్ రాయబోతున్నామన్నారు. మనీ లాండరింగ్ ఎలా జరిగిందో విచారణ జరిపించాలని కోరతామని, ఆ ప్రభుత్వంలో పవన్ కూడా భాగస్వామే అని జోగి రమేష్ తెలిపారు. పవన్ కల్యాణ్ లేవనెత్తిన 13 అంశాలకు సమాధానాలను మీడియా ద్వారా అందజేస్తున్నామన్నారు. పవన్ కల్యాణ్‌కు ఆంధ్రప్రదేశ్ డోర్ నెంబర్ ఉందా ?, కనీసం ఏపీలో ఓటు ఉందా ? లేదా ఆధార్ కార్డ్ ఉందా ?. చంద్రబాబు ఇచ్చే డబ్బుల కోసం ఏ గడ్డి అయినా కరవటానికి సిద్ధంగా ఉన్నారన్నారు. తాము కూడా లెటర్ రాయబోతున్నాం.. చంద్రబాబు కొట్టేసిన స్కిల్ స్కాంలో పవన్ కల్యాణ్‌కు ఎంత ముట్టిందో విచారణ చేయమని లేఖ రాస్తామన్నారు. మనీ లాండరింగ్ ఎలా జరిగిందో విచారణ జరిపించాలని కోరతామన్నారు. చంద్రబాబు స్కిల్ స్కాంపై విచారణ చేయమని ఎందుకు లేఖ రాయలేదు ?. పేదలకు మూడు సెంట్ల స్థలం ఇస్తామని హామీ ఇచ్చాం.. ఎందుకు నెరవేర్చ లేదని చంద్రబాబును ప్రశ్నించావా ?. ప్రజలను మోసం చేసిన ప్రభుత్వంలో పవన్ కూడా భాగస్వామే కదా.. పేదలకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు ఇస్తుంటే ఎందుకు మీకు అంత కడుపుమంట ?. ప్రతి గ్రామాన్ని జగన్ అభివృద్ధి చేస్తుంటే.. ప్రధానికి లేఖ రాస్తాడట. చంద్రబాబు, లోకేష్ దోచుకున్న డబ్బుల మీద లేఖ రాయి అని మంత్రి జోగి రమేష్ మండిపడ్డారు.

## ఖైదీకి కొవిడ్ పాజిటివ్.. ఏపీలో పెరుగుతున్న కేసులు



రాజమహేంద్రవరం: ఆంధ్రప్రదేశ్‌లో కొవిడ్ కేసులు పెరుగుతున్నాయి. కొత్తగా విజఅంభిస్తున్న వేరియంట్ కొవిడ్ కేసులతో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ముందుస్తు చర్యలు తీసుకుంది. ప్రస్తుతం ఏపీలో 90కి పైగా కేసులు నమోదు అయ్యాయి. రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో ఖైదీగా శిక్ష అనుభవిస్తున్న కాకినాడ ప్రాంతానికి చెందిన 67 ఏండ్ల వఅద్ధుడికి కొవిడ్ పాజిటివ్ సోకింది. ఈనెల 17న జలుబు, జ్వరం, దగ్గుతో బాధపడుతుండడంతో అతడిని జైలు ఆసుపత్రిలో పరీక్షలు నిర్వహించారు. 19న జ్వరం ఎక్కువ కావడంతో జీజీహెచ్‌కు తరలించి ఆర్టీపీసీఆర్ పరీక్ష నిర్వహించి ల్యాబ్‌కు పంపారు. అక్కడి నుంచి వచ్చిన ఫలితాల్లో కొవిడ్ పాజిటివ్‌గా నిర్దారణ కావడంతో ఆసుపత్రి ఐసోలేషన్ వార్డులో ఉంచి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం అతడు కోలుకుంటున్నాడని వైదులు తెలిపారు. రెండు రోజుల క్రితం శ్రీసత్యసాయి జిల్లాలో 87 సంవత్సరాల వృద్ధుడు ఓపెన్ హార్ట్ సర్జరి జరిగింది. అతడు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కొవిడ్ బారిన పడి మరణించిన మొదటి కేసుగా ఏపీ వైద్య రికార్డులో నమోదయ్యింది.

## ప్రజల భూముల్ని లాక్కునేందుకే నల్ల చట్టం : దేవినేని ఉమ

అమరావతి: ప్రజల భూముల్ని లాక్కునేందుకే సీఎం జగన్ నల్ల చట్టాన్ని తెచ్చారని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ధ్వజమెత్తారు. రిజిస్ట్రేషన్, న్యాయ వ్యవస్థలను నిర్వీర్యం చేసి వ్యక్తిగత ఆస్తులను కాజేసేందుకు కుట్ర చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇప్పటికే రాష్ట్రంలో ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. సీఎం జగన్ ఉద్దేశపూర్వక సమస్యలు సఅష్టిస్తున్నారని, పరిష్కారం



చేయాలంటే వాటాలు అడుగుతాన్నారని మండిపడ్డారు. రైతుల భూములు, ప్రజల ఆస్తులపై జగన్ పెత్తనం ఏంటని ఆయన ప్రశ్నించారు. మరోవైపు టీడీపీ సీనియర్ నేత బుద్ధా వెంకన్న కూడా జగన్‌పై విమర్శలు చేశారు. జగన్ టికెట్స్ లేవంటే వైసీపీలో మంత్రులు, ఎమ్మెల్యేలు హ్యాపీగా వెళ్లిపోతున్నారని అన్నారు. వైసీపీ బి.ఫామ్ ఎవరికి ఇచ్చినా ఓడిపోతారని.. టీడీపీ, జనసేన బి ఫామ్ వచ్చిన వాళ్ళు ఎమ్మెల్యేలు అవుతారని జోష్యం చెప్పారు. ఎలాగూ ఓడిపోతారు కాబట్టి.. సీఎం జగన్ నిర్ణయాన్ని వాళ్ళ కార్యకర్తలు అంగీకరిస్తున్నారన్నారు.

## జనవరిలో శ్రీవారి ఆలయంలో విశేష పర్వదినాలు



తిరుమల : తిరుమల శ్రీవారి ఆలయంలో జనవరి నెలలో జరుగనున్న విశేష పర్వదినాల వివరాలను టీటీడీ విడుదల చేసింది. జనవరి 1న శ్రీవారి ఆలయంలో పెద్దశాత్తుమొర, వైకుంఠద్వార దర్శనం ముగింపు, 5న శ్రీవారి ఆలయంలో అధ్యయనోత్సవాలు ముగింపు, 6న తిరుమల శ్రీవారు తిరుమలనంబి సన్నిధికి వేంచేపు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. జనవరి 7న సర్వ ఏకాదశి, 9న తొండరడిప్పొడియాళ్వార్ వర్షతిరునక్షత్రం, 14న భోగిపండుగ ,ధనుర్మాసం ముగింపు, 15న మకరసంక్రాంతి. సుప్రభాత సేవ పున్ణప్రారంభం, 16న తిరుమల శ్రీవారు పార్వేట మండపానికి వేంచేపు, కనుమ పండుగను వైభవంగా జరుపనున్నట్లు వివరించారు. జనవరి 25న శ్రీరామకఅష్ణతీర్థ ముక్కోటి, 28న తిరుమొళిశైయాళ్వార్ వర్షతిరునక్షత్రం, 31న కూరత్తాళ్వార్ వర్షతిరునక్షత్రం కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వెల్లడించారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
సోమవారం 01, జనవరి 2024

## చరమాంకంలో జగన్నాటకం..

మహాభారతంలోని విదుర నీతిలో వ్యాసుడు చెప్పిన మాటలు ఇవి! జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నేటి వరకు వ్యవహరించిన, వ్యవహరిస్తున్న తీరు పరిశీలిస్తే విదుర నీతిలోని ఈ మాటలు గుర్తుకొస్తాయి. తాను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అండగా ఉన్న వారందరినీ వదులుకోవడంతో పాటు రాజకీయ ప్రత్యర్థులపై కక్షపూరితంగా వ్యవహరిస్తూ ప్రజలందరూ తనతోనే ఉన్నారన్న భ్రమతో జగన్ రెడ్డి మోనార్క్‌లా వ్యవహరిస్తున్నారు. అవినీతి కేసులలో జగన్ జైలుకు వెళ్లాల్సి వచ్చినప్పుడు... రాజకీయ అనుభవం లేకపోయినా ఉమ్మడి రాష్ట్రంలోనే కాళ్లకు బలపం కట్టుకొని తిరిగి వైసీపీని నిలబెట్టిన తల్లినీ చెల్లినీ కర్కశంగా పార్టీ నుంచి గెంటేశారు. తండ్రి రాజశేఖర రెడ్డికి ఆప్తులుగా మెలిగిన వారెవరినీ దరిదాపుల్లోకి రానివ్వలేదు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ జెండాను మోసిన కార్యకర్తలు, శాసనసభ్యులు, మంత్రుల పట్ల ఇప్పుడు నిర్దయగా వ్యవహరిస్తున్నారు. రాజకీయ ప్రత్యర్థులపై కేసులు పెట్టి వేధించడంలో బిజీగా ఉంటున్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై ఒక పిచ్చి కేసు పెట్టించి జైలుకు పంపి తన అహాన్ని చల్లార్చుకున్నారు. ఇప్పుడు ఏకంగా ఎంపీ, ఎమ్మెల్యే టికెట్లు మళ్లీ కావాలంటే కప్పం కట్టాలన్న నిబంధన విధించారు. కనీస మానవత్వం లేకుండా, ప్రజాస్వామ్యంలో ఉన్నామన్న స్పృహ లేకుండా నిరంకుశంగా వ్యవహరిస్తూ... తానకు తానుగా తన ప్రత్యర్థులు అందరినీ ఏకం చేస్తున్నారు.మరో రెండు నెలల తర్వాత ఎన్నికల షెడ్యూల్ వెలువడనున్న వేళ జగన్మోహన్ రెడ్డి తన అహంకారంతో ఒంటరిగా మిగిలిపోయారు. రాజకీయ ప్రత్యర్థులు మాత్రమే కాదు సొంత పార్టీకి చెందిన వారు కూడా ఆయనపై ఇప్పుడు కత్తులు దూస్తున్నారు. వైఎస్సార్ కుటుంబంలో కూడా జగన్ ఒంటరివాడయ్యారు. రక్తం పంచుకొని పుట్టిన షర్మిల కూడా ఎన్నికల రణరంగంలో తనతో నేరుగా తలపడే పరిస్థితి తెచ్చుకున్నారు. సహోదరుడితో నేరుగా తలపడకూడదన్న ఉద్దేశంతో తెలంగాణలో తన రాజకీయ అదృష్టాన్ని పరీక్షించుకోవాలనుకున్న షర్మిలకు అక్కడా ఇబ్బందులు సృష్టించారు. ఫలితంగా విధిలేని పరిస్థితులలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టక తప్పని పరిస్థితిని ఆమెకు జగన్ కల్పించారు. జీవచ్ఛవంలా మారిన కాంగ్రెస్ పార్టీకి జవసత్వాలు సమకూరితే అందుకు జగన్ రెడ్డి కారణమవుతారు. మరోవైపు తనకు తెర వెనుక నుంచి అండదండలు అందిస్తున్న భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్‌లో ఎదగలేక పోవడానికి కూడా ముఖ్యమంత్రి పిచ్చి చేష్టలే కారణం అవుతున్నాయి. సిట్టింగ్ ఎమ్మెల్యేలలో కొందరికి టికెట్లు నిరాకరించడం, మరికొందరికి స్థాన చలనం కలిగిస్తానని చెప్పడం.. ఎంపీ, ఎమ్మెల్యే టికెట్లకోసం ధరలు నిర్ణయించడంతో పలువురు సిట్టింగ్‌లు కాంగ్రెస్ వైపు చూస్తున్నారు. తాజా సమాచారాన్ని బట్టి ఏపీసీసీ అధ్యక్ష పదవిని షర్మిల చేపడితే కాంగ్రెస్‌లో చేరడానికి వైసీపీకి చెందిన దాదాపు పాతిక ముప్పై మంది ఎమ్మెల్యేలు సిద్ధంగా ఉన్నారు. తెలుగుదేశం, జనసేన పార్టీలలో చేరినా ఎన్నికల్లో పోటీచేసే అవకాశం కనిపించకపోవడంతో వారంతా కాంగ్రెస్ పార్టీని ఆశ్రయించబోతున్నారు. ఈ పరిణామం జగన్ రెడ్డి ఓటు బ్యాంకుకు ఎంతో కొంత గండి కొట్టకుండా ఉండదు కదా! ముఖ్యమంత్రులుగా ఉన్నవారు, ముఖ్యంగా ప్రాంతీయ పార్టీలకు చెందిన ముఖ్యమంత్రులు ఓడిపోవడానికి ప్రతిపక్షాలు పన్నే వ్యూహాల కంటె తమ స్వయంకృతాపరాధాలే కారణమవుతాయి. తెలంగాణలో కేసీఆర్ విషయంలో ఇది రుజువైంది. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అదృష్టం కలసి వచ్చిందంటే అందుకు కేసీఆర్ మాత్రమే కారణం. 2019లో జగన్ అధికారంలోకి రావడానికి చంద్రబాబు నిర్లక్ష్యమే కారణం. ఇప్పుడు... ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ ఓడిపోనుందన్న అభిప్రాయం బలంగా వ్యాపించడానికి జగన్ రెడ్డే కారణం. ఐదేళ్ల అధికారం తర్వాత, అది కూడా ప్రజల్లో వ్యతిరేకత మూటగట్టుకున్న వేళ జగన్ రెడ్డి స్థానంలో ఉన్నవారు కనీస జాగ్రత్తలు తీసుకొనే ప్రయత్నం చేస్తారు. 'నా రూటే సెపరేటు' అన్నట్టుగా వ్యవహరించే జగన్ జాగ్రత్తలు తీసుకోకపోగా.... ధన వ్యామోహంతో టికెట్లు అమ్ముకొనే ప్రయత్నం చేయడాన్ని ఎలా అర్థం చేసుకోవాలి? టికెట్లు అమ్ముకుంటున్నారన్న వార్తలు విస్తృతంగా ప్రచారం కావడం 2014లో జగన్ ఓడిపోవడానికి ప్రధాన కారణంగా చెబుతారు. 2009కి ముందు ప్రజారాజ్యం పార్టీ విషయంలోనూ ఇటువంటి ప్రచారమే జరిగింది. దీంతో రాజకీయాల్లో చిరంజీవికి చేదు అనుభవమే మిగిలింది. గుంటూరు, ఒంగోలు, నంద్యాల వంటి స్థానాలు కావాలంటే రూ.180 కోట్ల వరకు చెల్లించాలని, చంద్రబాబు అండ్ కోను తిడుతూ ఉండాలని సిట్టింగ్ ఎంపీలకు జగన్ షరతులు విధించడాన్ని వారు జీర్ణించుకోలేక పోతున్నారు. దీంతో, మీ పార్టీకో దండం, మీ టికెట్టుకో దండం అని ఇలాంటి వారందరూ జగన్‌కు దూరం కాబోతున్నారు. నిజానికి ఈ ఐదేళ్లలో ఇసుక, మద్యంతో పాటు గనులను చెరపట్టడం ద్వారా జగన్ రెడ్డి లెక్కలేనంత సొమ్ము పోగేసుకున్నారని, ఈ ఎన్నికల్లో అభ్యర్థులకు ఆయన పుష్కలంగా ఆర్థిక సహాయం చేయబోతున్నారన్న ప్రచారం జోరుగా సాగింది. ఇప్పుడు తాడేపల్లి ప్యాలెస్ వ్యవహారాలు అందుకు విరుద్ధంగా ఉన్నాయి. దళిత, గిరిజన అభ్యర్థులకు మాత్రమే అవసరాన్ని బట్టి కొంత ఆర్థిక సహాయం పార్టీ నుంచి అందుతుందని, మిగతా వారందరూ సొంతంగా ఖర్చులు పెట్టుకోవాలని చెబుతున్నారట! ఈ పరిణామాన్ని ఊహించకపోవడంతో పాటు ప్రజల్లో వ్యతిరేకతను కళ్లారా చూస్తున్న సిట్టింగ్‌లు పార్టీకి రాంరాం చెప్పడానికి సిద్ధమవుతున్నారు. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు, ముఖ్యంగా ప్రతిపక్షంలో ఉన్నవాళ్లు అభ్యర్థుల ఆర్థిక స్థితిగతులను పరిగణనలోకి తీసుకోవడం సహజం. అలాంటిది మళ్లీ అధికారంలోకి రావాలనుకుంటున్న జగన్ రెడ్డి పార్టీ టికెట్లు కూడా అమ్ముకొని సొమ్ము చేసుకోవాలని అనుకోవడం విడ్డూరంగా ఉంది. తాడేపల్లి ప్యాలెస్‌కు పిలిపించుకుంటున్న సిట్టింగ్‌లను జగన్ రెడ్డి కనీసం కలవకుండా... పార్టీ కో ఆర్డినేటర్ల వద్ద తేల్చుకోవాలని చెప్పడం పుండు మీద కారం చల్లినట్టుగా ఉంటోంది. ఈ నేపథ్యంలో పార్టీ నాయకుల నుంచి ఎదురవుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పలేక కో ఆర్డినేటర్లు కూడా బిక్కముఖం వేస్తున్నారు. 'అధినాయకుడు చెప్పమన్నదే మేం చెబుతున్నాం, ఆ తర్వాత మీ ఇష్టం' అని వారు చేతులెత్తేస్తున్నారు. జగన్ రెడ్డికి అత్యంత సన్నిహితులు అని అనుకుంటున్న వాళ్లే... 'ముఖ్యమంత్రి చెప్పిన మాటలే మీకు చెబుతున్నాం. నిర్ణయం తీసుకోవలసింది మీరే' అని చేతులు దులుపుకొంటూ ఉండటం గమనార్హం.

**సామాజిక దృక్పథంతో మీరు రాసే రచనలు**
**editor. prajapalana@gmail.com**
**మెయిల్ కు పంపించినచో ప్రజా పాలన**
**దినపత్రికలో ప్రచురించబడును**

# 2024 : భారత పౌరుని ప్రార్థన

మనం వీడ్కోలు చెప్పనున్న ఈ సంక్షుభిత సంవత్సరం మరో రెండు రోజుల్లో అనంత కాలంలోకి నిష్క్రమించనున్నది. రాబోయే కొత్త రోజులు గడచిన వాటి కంటే మరీ అస్తవ్యస్తంగా ఉండవచ్చు. 2024లో బహు శ్రేష్ఠమైన భారత్, మరింత భద్రమైన విశ్వ ధాత్రి కోసం పరాత్పరుడిని ప్రార్థించాల్సిన సమయమాసన్నమయింది. మన దేశం పారతంత్ర్యంలో మగ్గుతున్న యుగంలో ఋషితుల్యుడైన మన జాతీయ మహాకవి రవీంద్రనాథ్ టాగోర్ తన మాతృభూమికి సుస్వతంత్రాన్ని కోరుతూ భగవంతుడిని ప్రార్థించాడు. 'ఎక్కడ మనసు నిర్భయంగా వుంటుందో, ఎక్కడ మనుషులు తలెత్తి తిరుగుతారోబీ ఎక్కడ జ్ఞానం విరివిగా వెలుస్తుందో...' ఈ విన్నపం స్ఫూర్తితో, నూతన ఏడాదిలో జాతి జీవన ప్రస్థానం వెలుగు బాటలలో సాగేలా సహాయపడాలని కాలం మహాశక్తిని అభ్యర్థిస్తున్నాను. వచ్చే వేసవిలో భారతీయ ఓటర్లు తమ 18వ లోక్‌సభను ఎన్నుకోనున్నారు. ఆ సభలో ఆధిక్యం కోసం రాజకీయ పక్షాలు ఇప్పటికే తమ తమ ప్రయత్నాలు ప్రారంభించాయి. ప్రపంచ అతి పెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ భవిష్యత్తును నిర్ణయాత్మకంగా ప్రభావితం చేయనున్న ఆ ఎన్నికలు స్వేచ్ఛగా జరగాలి. స్వార్థ జోక్యాలకు తావుండకూడదు. ఆ బృహత్తర ప్రజాస్వామ్య ప్రక్రియను నిర్వహించే ఎన్నికల సంఘం, టి.ఎన్.శేషన్ లాంటి కఠిన కర్తవ్య పరాయణుడి స్ఫూర్తిదాయక వారసత్వాన్ని పునరుద్ధరించేందుకు దీక్షా దక్షతలతో పూనుకోవాలి. ఒక నిష్పాక్షిక సంస్థగా ఎన్నికల సంఘం తన అధికారాల ప్రాతిపదికలను పునరన్వేషించాలి. తన పేరు ప్రతిష్ఠలను కాపాడుకొని గౌరవాన్ని పెంపొందించుకోవాలి. ఎన్నికలలో ఓటమి సంభవిస్తే అందుకు ఈవీఎమ్ (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్)లలో అక్రమాలు జరిగాయని నిందించకూడదు. గెలిచిన పక్షంలో అవి సక్రమంగా పని చేశాయని కితాబునివ్వకూడదు. అలా వ్యవహరించడం మన పరిణతి రాహిత్యాన్ని మాత్రమే సూచిస్తుంది. ఎన్నికల ప్రచారంలో రాజకీయ పక్షాలు కుల మతాల సంకుచితత్వ భావోద్వేగాలను రెచ్చగొట్టకూడదు. సంయమనం పాటించాలి. ఓటర్ల మద్దతును సాధించుకోవడంలో నిజాయితీగా పోటీ పడాలి. ఓటర్ల మధ్య శతృత్వం నెలకొనేలా ఆవేశపూరిత ప్రసంగాలు చేయకూడదు వివిధ సామాజిక సముదాయాల మధ్య తీవ్ర విభేదాలను సృష్టించే ప్రయత్నాలను తీవ్రంగా ప్రతిఘటించాలి. అభ్యర్థులను వ్యక్తిత్వ ఉన్నతి, నాయకత్వ యోగ్యత ఆధారంగా మాత్రమే ఎంపిక చేయాలి. వంశపారంపర్యతను ఎట్టి పరిస్థితులలోనూ ఒక యోగ్యతగా చూడకూడదు. గొప్ప కుటుంబాల నుంచి రావడం కంటే వ్యక్తి గుణ సంపద మాత్రమే అభ్యర్థి ఎంపికకు అన్ని విధాల మంచి అర్హతగా పరిగణించాలి. ఎన్నికల బాండ్లు, ధన బలం ఎన్నికల తీరుతెన్నులను అధికార పక్షానికి అనుకూలంగా ప్రభావితం చేసే పరిస్థితులు ఎంత మాత్రం ఉండకూడదు. రాజ్యాంగ సంస్థలు నిష్పాక్షికంగా వ్యవహరించాలి. గెలిచిన అభ్యర్థి మొట్టమొదట తనకు ఓటువేయని వారి హృదయాలను గెలుచుకోవడానికి ప్రయత్నించి తీరాలి. తన సేవలను కేవలం తనకు ఓటు వేసిన వారికి మాత్రమే పరిమితం చేయకూడదు. అధికార పక్షం తన ప్రత్యర్థులను అణచివేసేందుకు నేర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగపరచకూడదు. చట్టాలకు మాత్రమే అవి నిబద్ధమవ్వాలి. ప్రతిపక్షాల నేతలకు వ్యతిరేకంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఎంత చురుగ్గా వ్యవహరించడం జరుగుతుందో అంతే శక్తిమంతంగా




భారతీయ జనతా పార్టీ పాలిత రాష్ట్రాలలో కూడా ఆ దర్యాప్తు సంస్థ చర్యలు చేపట్టాలి. ఒక రాజకీయవేత్త ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బనాయించిన కేసులను, అతడు అధికార పక్షానికి ఫిరాయించినప్పుడు మాఫీ చేయకూడదు. నిర్దిష్ట రాజకీయ ప్రయోజనాలు నెరవేర్చే చట్టవిరుద్ధ అరెస్టులు చేసేందుకు పోలీస్ విభాగాలు తిరస్కరించాలి. పౌరస్వేచ్ఛలు, రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు సుప్రీంకోర్టు చిత్తశుద్ధితో నిబద్ధమవ్వాలి. జైలుకు పంపడం కాకుండా బెయిల్ ఇవ్వడమే న్యాయ వ్యవస్థకు మార్గదర్శక సూత్రంగా ఉండాలి. విచారణలో ఉన్న ఖైదీలు సంవత్సరాల తరబడి కారాగారాలలో కృశించిపోయే పరిస్థితులను అరికట్టాలి. రాజకీయ ప్రాధాన్యమున్న కేసులలో న్యాయ నిర్ణయాలు ఎటువంటి పక్షపాతం చూపకుండా ఉండాలిబీ అధికార పెద్దల ఒత్తిళ్లకు లొంగి తీర్పులు వెలువరించకూడదు. సహజ న్యాయసూత్రాలను కేవలం ప్రాబల్యం, పలుకుబడి గల వ్యక్తుల విషయంలో మాత్రమే కాకుండా ప్రతీ పౌరుడికీ సమంగా వర్తింపచేయాలి. అభిరాముడు అందరివాడు. అయోధ్యలో రామాలయం జాతి సమైక్యతను సుదృఢం చేయాలి. భిన్న సామాజిక వర్గాల మధ్య స్నేహ వారధులు నిర్మించడానికి మారుగా విభేదాలు సృష్టించేలా రాజకీయ, మతపరమైన ఆధిక్యతకు ఆ కోవెల ఒక ప్రతీకగా పరిణమించకూడదు. మణిపూర్‌లో జాతుల ఘర్షణను నివారించాలి. ఆ దురదృష్టకర పరిణామం మణిపూర్ రాష్ట్ర విభజనకు, ప్రజల మధ్య ఎడతెగని చీలికలకు కారణమయ్యేందుకు ఎటువంటి పరిస్థితులలోను అనుమతించకూడదు. మెయితీలు, కుకీలు సహానుభూతి, సుహృద్భావంతో కలసి మెలసి జీవించేందుకు తోడ్పడాలి. మణిపురి అస్తిత్వ స్ఫూర్తిని వారిలో మళ్లీ నిండుగా ప్రజ్వలింప చేయాలి. జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర ప్రతిపత్తిని సత్వరవే పునరుద్ధరించాలి. ఆ వెన్వెంటనే ఆ రాష్ట్ర శాసనసభకు ఎన్నికలు నిర్వహించాలి. కశ్మీర్ ముస్లింలు, కశ్మీర్ పండిట్‌లలో పరస్పర విశ్వాసాన్ని పునరుద్ధరించేందుకు ఒక 'సత్య నిర్ధారణ, సమన్వయీకరణ సంఘం'ను నియమించాలి. పాత గాయాల నుంచి ఉపశమనం కలిగించి ఉభయ వర్గాల మధ్య సామరస్యాన్ని నెలకొల్పాలి. పార్లమెంటు భారత ప్రజాస్వామ్య దేవాలయం పవిత్రతను ప్రదీప్తపరచాలి. ప్రభుత్వం, ప్రతిపక్షం మధ్య పరస్పర విశ్వాసం సడలిపోకూడదు. సమన్వయంతో శాసన నిర్మాణ బాధ్యతలను నిర్వర్తించాలి. ప్రజల సమస్యలకు ప్రభుత్వాన్ని జవాబుదారీగా చేయాలి. ప్రతిపక్షం మరింత బాధ్యతాయుతంగా ప్రవర్తించాలి. సభ్యులను ఒకేసారి పెద్ద సంఖ్యలో సస్పెండ్ చేసే ధోరణులకు స్వస్తి చెప్పాలి. సభ్యులు ప్లకార్డులతో పోడియమ్ వద్దకు దూసుకుపోయి గలాభాను సృష్టించడాన్ని నిరుత్సాహపరచాలి. కీలక బిల్లులను సమగ్ర చర్చల అనంతరమే ఆమోదించాలి. పాలక, ప్రతిపక్షాల మధ్య చర్చలు కొరవడేందుకు అధికార పక్షం సంఖ్యాబలం కారణం కాకూడదు. కుల ప్రాతిపదిక రిజర్వేషన్లను సమాజంలో విభేదాలు, వైషమ్యాలు మరింతగా పెరిగిపోయే విధంగా విస్తరింఎ చేయకూడదు. నియామక ఉద్యోగ పరీక్షల ప్రశ్నపత్రాలను అక్రమంగా బహిర్గతం చేసి లక్షలాది యువతీయువకుల ఉద్యోగ స్వప్నాలు, ఆకాంక్షలను భగ్నం చేయకూడదు. పలు రాష్ట్రాలకు విస్తరించివున్న ఉద్యోగ పరీక్షల మాఫియాపై కఠిన చర్యలు చేపట్టాలి. ప్రైవేట్ రంగంలో పెద్ద ఎత్తున ఉద్యోగాల సృష్టిని ప్రోత్సహించాలి. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో నిజాయితీగా వ్యవహరించి అన్ని వర్గాల వారికి న్యాయం చేయాలి. ప్రభుత్వ ఖజానాలను దివాళా తీయించేందుకు రాజకీయ పార్టీలను అనుమతించకూడదు. ఎన్నికలలో గెలిచేందుకు రాజకీయ పక్షాలు అవాస్తవిక వాగ్దానాలు చేయడాన్ని అరికట్టాలి. ఒక పార్టీ రేవడి (ఉచితం) మరో పార్టీ సంక్షేమ పథకం కాకూడదు. విచక్షణారహితంగా ఉచిత తాయిలాలను పంచి పెట్టడాన్ని నిరోధించాలి. నాయకుల విగ్రహాలు, స్మారక కట్టడాల నిర్మాణానికి కాకుండా నాణ్యమైన విద్యా వైద్య సదుపాయాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యమివ్వాలి. ప్రపంచ అగ్రగామి ఉన్నత విద్యా సంస్థలలో భారతీయ విశ్వవిద్యాలయాలు కనీసం అరడజన్ అయినా ఉండేలా శ్రద్ధ వహించాలి. ప్రస్తుతం ఇటువంటి గౌరవం పొందున్న భారతీయ విద్యా సంస్థలు ప్రస్తుతం ఒక్కటి కూడా లేకపోవడం లజ్జాకరంగా లేదూ? సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు సామాన్యులకు సైతం అందుబాటులో ఉండేలా చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది. ఆరోగ్య భద్రతా సేవలు ప్రతీ పౌరుడికీ అందుబాటులో ఉండడమనేది జాతీయ కర్తవ్యం కావాలి. హిమాలయ ప్రాంతాల పర్యావరణాన్ని విచక్షణ రహితంగా ధ్వంసం చేస్తూ అంతర్జాతీయ వాతావరణ సదస్సులలో మనలను మనం హరిత యోధులుగా చెప్పుకోవడమేమిటి? మహిళా సాధికారత ఒక నినాదంగా కాకుండా ఒక నిబద్ధతగా ఉండాలి. దేశం లోని 29 రాష్ట్రాలకు గాను కేవలం ఒక్కరు మాత్రమే కాకుండా అంతకంటే ఎక్కువ మంది మహిళా ముఖ్యమంత్రులు తప్పకుండా ఉండి తీరాలి. ఒలింపిక్ పతకాల విజేతలైన మహిళా మల్లయోధులు తమ సమస్యల పరిష్కారా నికి వీధులకు ఎక్కవలసిన అవసరం ఉండకూడదు. ప్రజా జీవితంలో ఉన్నవారు మరింత జెండర్ స్పృహ కలిగి ఉండాలి. మహిళలకు వ్యతిరేకంగా జరిగిన నేరాలపై దర్యాప్తు, విచారణలు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలి. క్రీడాకారుల వైయక్తిక ప్రతిభాపాటవాలకు కాకుండా టీమ్ ఇండియా వరుసగా పది మ్యాచ్‌లలో ఘన విజయం సాధించినందుకు భారత క్రికెట్ జట్టుకు ఘన సత్కారాలు జరగాలి. ఇండియన్ ప్రీమియర్ లీగ్ వేలం పాటల్లో ఏ క్రికెటర్ ఎన్ని కోట్ల రూపాయల విలువ చేశాడనేదానిపై కాకుండా దేశ వ్యాప్తంగా జూనియర్ క్రికెట్‌ను ప్రోత్సహించేందుకు ఎంత మొత్తంలో నిధులు వెచ్చిస్తున్నారనే దానిపై శ్రద్ధ పెట్టాలి. రాబోయే ఏడాది పారిస్‌లో ఒలింపిక్ క్రీడోత్సవాలు జరగనున్నాయి. పతకాలు సాధించిన క్రీడాకారులకు, వారి విజయాలకు అధికతర ప్రాధాన్యమివ్వాలి. ఒక్క నీరజ్ చోప్రా భవిష్యత్తులో మరింత మంది విజేతల ఆవిర్భావానికి స్ఫూర్తి కావాలి. భారత యశస్సును సమున్నతంగా ఉజ్వలం చేసే పరిణామాలు, సంఘటనలు సంభవించే 'అమృత్ కాల్' స్వేచ్ఛామయ జగత్తులోకి మన మాతృదేశం మేల్కోవాలి.

## కాలచక్రం




నా సాహచర్యంలో నీ ఆశయాలు
శ్వాస తీసుకొని ఉండకపోవచ్చు
నాతో పెనవేసుకున్న నీ ఆలోచనలు
నాతో ముడిపడి ఉండకపోవచ్చు
నీలో కదలాడే ఊహలకు ఊసులకు
నేను ఊపిరిపోసి ఉండకపోవచ్చు
నా లోగిలిలో ఎన్నో సంఘటనలు
నిన్ను నిరుత్సాహపరచి ఉండవచ్చు,
నువ్వు అవమాన పడివుండవచ్చు,
నువ్వు నొచ్చుకొని ఉండవచ్చు
గడిచిన క్షణాలను యుగాలుగా
తలచుకుంటూ ఆగిపోవద్దు
నా సాన్నిధ్యంలో నీకొచ్చిన కష్టాలను,
కన్నీళ్ళను నాతోనే తీసుకెళతా
ఆ బాధను నాతోనే మోసుకెళతా
గతం ఒక జ్ఞాపకం దానికై చింతించకు
వర్తమానం ఒక అవకాశం
అందిపుచ్చుకో
భవిష్యత్తు ఒక జ్ఞాపిక చేజార్చుకోకు
నా అస్తమయం మరో నవోదయం
నీ కష్టాలు కనుమరుగైపోవాలని,
కొత్త ఉత్సాహం నీలో ఉర్రూతలూగాలని
నూతన వత్సరపు అరుణోదయ కాంతి
జీవితాన్ని మరింత ప్రకాశవంతంగా,
పూలతోట వంటి వెలుగు బాటలో
నిత్యనూతనంగా ప్రభవింపజేయాలని
ఆశల ఆశయ గమ్యానికి చేరుకోవాలని
2024 సహచర్యం మీకు
సంతోషాల హరివిల్లు కావాలని
ఆశిస్తూ
కోటి ఆశల కొంగొత్త వత్సరానికి స్వాగతం
ఊహల పల్లకీల ఉత్సవానికి స్వాగతం
జయజయ ధ్వానాల ఆనంద
కరతాళ ధ్వనులతో
2024కి స్వాగతం

ధూళిపాళ్ళ మాధవికిషోర్

# జనవరి 3వ తేదీన మున్సిపల్ కార్మికుల సమ్మె జయప్రదం చేయండి

### బద్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఇర్ల నాగేష్



బద్వేల్, ప్రజాపాలన ప్రతినిధి: కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యల పరిష్కరించాలని ఏఐటీయూసీ ఇచ్చిన పిలుపువేరకు పిలువులో భాగంగా బద్వేల్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట మోకాళ్ళ నిరసన తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా ఏఐటియుసి బద్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఇర్ల నాగేష్, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మొండిగా, నిరంకుశంగా వ్యవహరించకుండా కార్మిక సంఘాలతో చర్చలు జరపాలన్నారు.మున్సిపల్ కార్మికులకు కనీసవేతనం రూ. 26వేలు ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరారు.పట్టణాల విస్తరణతో కార్మికుల సంఖ్యను పెంచడంతోపాటు , ఆప్కాస్ ద్వారా పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనాలు కల్పించడంతో పాటు వారి పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలని, గ్రాట్యూటీ, పెన్షన్ చెల్లించాలని డిమాండ్ చేశారు .ఇంజనీరింగ్ విభాగాల్లో పనిచేసే పారిశుధ్య కార్మికులకు నైపుణ్యాన్ని బట్టి వేతనాలు చెల్లించాలని.శాశ్వత ఉద్యోగులకు ఆర్జిత సెలవులు, జీపీఎఫ్ ఖాతాలు, హెల్త్ కార్డుల్ని జారీ చేయాలని డిమాండ్ చేశారు.నాన్ మస్టర్ రోల్ ఉద్యోగులకు కనీస టైమ్ స్కేల్ అమలు చేసి , కరవు భత్యం చెల్లింపు, పాఠశాలల్లో ఆయాలకు కనీస వేతన చెల్లింపు డిమాండ్లతో సమ్మెకు సిద్ధమవుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య సీనియర్ నాయకులు జెవి రమణారావు దేవా శ్రీనివాసరాజు శీను నరసింహులు గోపి తదితరులు పాల్గొన్నారు,

# సమాజాభివృద్ధికి యువత భవిత కావాలి

### 2024 క్యాలెండర్ ను ఆవిష్కరించిన బద్వేల్ అర్బన్ సిఐ యుగంధర్...



బద్వేల్ ప్రజా పాలన ప్రతినిధి:సమాజంలో జరుగుతున్న ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో సమాజ అభివృద్ధికి యువత భవిత కావాలని బద్వేల్ అర్బన్ సిఐ యుగంధర్ తెలిపారు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ కడప జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన 2024 కేలండర్ ను శనివారం సీఐ కార్యాలయము నందు విడుదల చేశారు.ఈ సందర్భంగా బద్వేల్ అర్బన్ సీఐ యుగంధర్ మాట్లాడుతూ... డివైఎఫ్ఐ యువజన సంఘం యువతీ యువకుల కోసం మంచి కార్యక్రమాలు చేస్తున్నారని వారికి నా అభినందనలు అన్నారు మంచి సేవ కార్యక్రమాలతో పాటు యువతను సన్మార్గం వైపు నడిపే విధంగా డివైఎఫ్ఐ యువజన సంఘం ముఖ్య పాత్ర వహించాలని కోరుతున్నానని అందరికీ ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు అన్నారు కొత్త సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో అభివృద్ధి కావాలని కోరుకుంటున్నాను అని అన్నారు. డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ.... డివైఎఫ్ఐ యువజన సంఘం అందరికీ విద్యా అందరికీ ఉపాధి అవకాశాలు కల్పించాలని అనే ఆశయంతో పనిచేస్తుంది అన్నారు పోరాటాలు మాత్రమే కాకుండా సేవా కార్యక్రమాలు లాంటివి రక్తదాన శిబిరాలు వంటివి నిర్వహిస్తూ వస్తుంది అన్నారు ప్రస్తుతం యువత ఉద్యోగ అవకాశాల కోసం ఎదురుచూస్తూ ఉపాధి అవకాశాలు లభించక పోవడంతో వలసలు పోతున్నారన్నారు కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ వస్తే ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షలాదిమంది యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అన్నారు కడప ఉక్కు ఆంధ్రుల హక్కుగా యువత డివైఎఫ్ఐ పోరాటాలలో కలిసి రావాలని పిలుపులేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్, గంగనపల్లి నాగార్జున, మహిళా కన్వీనర్ గురుదేవీ, కో కన్వీనర్ నాగలక్ష్మి, డివైఎఫ్ఐ పట్టణ నాయకులు ఆంజనేయులు ,జీవి రమణారెడ్డి, ఇమ్మానీలు ,ఓబుల్ రెడ్డి, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వికసిత భారత్ సంకల్పయాత్ర



నందిగామ డిసెంబర్ 31 ప్రజా పాలన ప్రతినిధిమం డలపరిధిలోకమ్మవారిపాలెం లింగాలపాడు గ్రామంలో వికసిత భారత సంకల్పయాత్ర నిర్వహించడం జరి గింది ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం భారతదేశ వ్యాప్తంగా ప్రతి పల్లె గ్రామంలోనూ ప్రతి చివరి లబ్ధిదారుల వరకు సంక్షేమ పథకాలు అందాలనే ఉద్దేశంతో ప్రధా నమంత్రి నరేంద్ర మోడీ పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఆయుష్మాన్ భారత్ కా ర్డులు. ప్రధానమంత్రి ఉజ్వల టు జీరో ఉచిత గ్యాస్ క లెక్షన్లు ప్రజలకు అందించడం జరిగింది అదేవిధంగా క్యాలెండర్ ఆవిష్కరణ. నియోజకవర్గ భారతీయ జ నతా పార్టీ కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య. మా ట్లాడుతూ ప్రతి ఒక్కరూ కేంద్ర ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని కోరారు. కొకన్వీనర్ చిరుమా మిళ్ల శ్రీనివాసరావు. కొంగర రమేష్. రాఘవేంద్ర బాల కృష్ణ తదితరలీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గుడివాడ డివిజన్ అర్చక సమావేశం



గుడివాడ ప్రజాపాలన,ప్రతినిధి.గుడివాడ పట్టణ అర్చకులకు గీతాభవనం నందు అర్చక సమావేశం జరిగింది.కమీషనర్ ఆఫీసునందు గత వారం క్రితం జరిగిన అర్చక జిల్లా, రాష్ట్ర ప్రతినిధులతో 6 పాయింట్లు పై చర్చ జరిపినారు.43(10) నందు నమోదు గురించి,అర్చక ఈనాం భూమి కలవారికి అడంగళ్ళ్ లో అర్చకుని పేరు ఎక్కించి పాస్ పుస్తకం ఇప్పించుట గురించి,గృహ నిర్మాణాలకు లోన్ గురించి,వంశపారంపర్య అర్చకులకు ఆర్డర్,కనీస వేతనం గురించి,అర్చక వెల్ఫేర్ గురించి సమావేశం ఏర్పాటు చేశారు,ఈ సమావేశంలో అగ్ని హోత్రం ఫణిగోపాల్,యడవల్లి విజయ్ భాస్కర్,భారతుల వెంకటరమణ మూర్తి,,మరియు డివిజన్ అర్చకులు పాల్గొన్నారు....

## 16వ ఆర్థిక సంఘం అధ్యక్షుడిగా అరవింద్ పనగారియా

న్యూఢిల్లీ : నీతి ఆయోగ్ మాజీ వైస్ చైర్మన్, కొలంబియా యూనివర్శిటీ ప్రొఫెసర్ అరవింద్ పనగారియాను 16వ ఆర్థిక సంఘం అధ్యక్షుడిగా నియమించింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉత్తర్వులను కేంద్ర ఆర్థిక శాఖ ఆదివారం విడుదల చేసింది. కమిషన్ సభ్యుల పేర్లను తర్వాత ప్రకటిస్తామని తెలిపింది. గతంలో రెవెన్యూ శాఖల జాయింట్ సెక్రటరీగా ఉన్న రిత్విక్ రంజనం పాండేని ప్యానెల్ సెక్రటరీగా ఇప్పటికే నియమించినట్లు సమాచారం. ఈ నిబంధనలను నవంబర్ 29న కేంద్రం ఆమోదించిన సంగతి తెలిసిందే. 2026 ఏప్రిల్ నుండి ప్రారంభం కానున్న ఐదేళ్ల కాలానికి కేంద్రం, రాష్ట్రాల మధ్య టాక్స్ రెవిన్యూ వాటాలను ఆర్థిక సంఘం నిర్ణయిస్తుంది. ప్రణాళికా సంఘం స్థానంలో వచ్చిన నీతి ఆయోగ్‌కి 2015 నుండి 2017 వరకు పనగారియా మొదటి వైస్ చైర్మన్‌గా బాధ్యలు చేపట్టారు. ఎన్‌కె సింగ్ అధ్యక్షతన 2017 నవంబర్‌లో 15వ ఆర్థిక సంఘం ఏర్పాటు చేసినపుడు, దాని రిఫరెన్స్ నిబంధనలను సవరించారు. 2019 చివరలో పదవీకాలాన్ని ఆరేళ్లకు కేంద్రం పొడిగించింది. ప్యానెల్ రెండు నివేదికలను సమర్పించడాన్ని తప్పనిసరి చేసింది.

# ఉప్పల్ స్టేడియం ఆధునీకరణ

- ప్రపంచ అధునాతన క్రికెట్ గ్రౌండ్లపై అధ్యయనం
- ఈడెన్ గార్డెన్స్‌ను పరిశీలించిన హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్




**కోల్‌కతా:** రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం (ఉప్పల్)ను ప్రపంచ మేటి క్రికెట్ మైదానాల్లో ఒకటిగా ఆధునీకరిస్తామని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అధ్యక్షుడు అర్శనపల్లి జగన్‌మోహన్ రావు అన్నారు. ఉప్పల్ స్టేడియాన్ని నవీకరించే ముందు ప్రపంచంలోని అధునాతన క్రికెట్ మైదానాలను పరిశీలించి, క్షుణ్ణంగా అధ్యయనం చేస్తామన్నారు. ఇందులో భాగంగా శనివారం కోల్‌కతాలోని ప్రఖ్యాత ఈడెన్ గార్డెన్స్ స్టేడియంను జగన్ మోహన్‌రావు సందర్శించారు. ఈ సందర్భంగా క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ బెంగాల్ (సీఏబీ) అధ్యక్షుడు స్నేహాశిష్ గంగూలీతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ మధ్య కాలంలో స్టేడియం అభివృద్ధికి తీసుకున్న చర్యలను జగన్ మోహన్ రావు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మైదానం మొత్తం అక్కడున్న సిబ్బందితో కలిసి పరిశీలించారు. వర్షాల సమయంలో తడిసిన పిచ్, అవుట్ ఫీల్డ్‌ను ఎలా వేగంగా ఆరబెడతారు, ఇందుకోసం ఎలాంటి యంత్రాలు ఉపయోగిస్తున్నారు, ఫ్లడ్ లైట్ల పనితీరు, సీటింగ్ సామర్థ్యం పెంపు వంటి విషయాలను అక్కడి సిబ్బందిని అడిగి సావధానంగా జగన్ మోహన్‌రావు తెలుసుకున్నారు. భవిష్యత్‌లో పలు అంతర్జాతీయ మ్యాచ్‌లకు ఉప్పల్ స్టేడియం ఆతిథ్యమివనున్న నేపథ్యంలో క్రికెటర్లు, మ్యాచ్‌ను వీక్షించేందుకు వచ్చే అభిమానులకు మంచి అనుభూతి కల్గించేందుకు ఈ అధ్యయనం ఉపయోగపడుతుందని జగన్ మోహన్‌రావు చెప్పారు.

# బలహీన వర్గాల పార్టీ టీడీపీ.. ఉత్తరాంధ్ర ఇంచార్జి



ఎన్టీఆర్ జిల్లా: బడుగు బలహీన వర్గాలకు ఉన్నదనిగా నిలిచేది తెలుగుదేశం పార్టీ ఉత్తరాంధ్ర ఇన్చార్జి మాజీ ఎమ్మెల్సీ బుద్ధ వెంకన్న తెలిపారు. 23 సంవత్సరాన్ని విధ్వంసం నామ సంవత్సరంగా వైయస్ జగన్ తయారు చేశారని విమర్శించారు. విజయవాడలోని ఆయన కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.టికెట్స్ లేవంటే వైసీపీ లో మంత్రులు, ఎమ్మెల్యే లు హ్యాపీ గా వెళ్లిపోతున్నారన్నారు. వైసీపీ బి.ఫామ్ ఎవరికి ఇచ్చిన ఓడిపోతారన్నారు.. టీడిపి జనసేన బి ఫామ్ వొచ్చిన వాళ్ళు ఎమ్మెల్యే అవుతారన్నారు. ఎలాగో ఓడిపోతారు కాబట్టి జగన్ నిర్ణయాన్ని వాళ్ళ కార్యకర్తలు అంగీకరిస్తున్నారన్నారు. చంద్రబాబు అరెస్ట్ తో 2024 లో టీడీపీ అధికారంలోకి వస్తుందనీ ధీమా వ్యక్తం చేశారు. 2023 జగన్మోహన్ రెడ్డి విధ్వంస నామా సంవత్సరం గా నామకరణం చేశాం అన్నారు. 2024 లో చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వడం అంటే కొత్త రాష్ట్రము యర్పడినట్టే గా అభిప్రాయపడ్డారు. 1932లో జనవరి 4 గాంధీ అరెస్ట్ ఎలా గుర్తుందో. అలాగే2023 సెప్టెంబర్ 9 చంద్రబాబు అరెస్ట్ రాష్ట్రంలో ప్రజలకు గుర్తు ఉంటుందన్నారు. బలహీన వర్గాల పార్టీ టీడీపీ అని చరిత్రలోనే లిఖించి ఉందన్నారు. ఉత్తరాంధ్రలో ఒక వెలుగు వెలిగిన బొత్స ఈ రోజు జగన్ ముందు ఎలా ఉన్నాడో చుస్తే బలహీన వర్గాల పరిస్థితి ఎలా వుందో అర్థం అవుతుందన్నారు. బొత్స తో మైకులు లేకుండా మాట్లాడితే బొత్స మొత్తం చెపుతారన్నారు. జెండాను మోసిన వారిని, పార్టీని నమ్ముకున్న వారికి తగిన న్యాయం చంద్రబాబు చేస్తారన్నారు. తెదేపా సీనియర్ నేత నాగురు మీరా మాట్లాడుతూ ఒక నియోజకవర్గం లో పని చేయని వాళ్ళు మరో నియోజకవర్గంలో పని చేస్తారని అనుకోవడం అవివేకం అన్నారు. అంబెడ్కర్ రాజ్యం ఎర్పాటు అవుతుందను, జగన్ అంబెడ్కర్ రాజ్యాంగాన్నీ నాశనం చేసాడన్నారు. సీఎం క్యాంప్ కార్యాలయం నుండి కాల్ వస్తే ఎమ్మెల్యే లు ఆనందపడుతున్నారన్నారు.టికెట్ ఇస్తే ఒక దండం, ఇవ్వకపోతే వది దండలు అంటున్నారు వైసీపీ ఎమ్మెల్యే లు అని చెప్పారు. ఎస్సీ ఎస్టీ మైనారిటీలకు జగన్ తీరని ద్రోహం చేసాడన్నారు.పశ్చిమ నియోజక వర్గంలో సైకిల్ గెలుస్తుందన్నారు.























కావలెను

స్నేహ గ్రూప్ విజయవాడ, గుంటూరు, వైజాగ్ హైదరాబాద్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
నెలకు రూ.15,000/- జీతం,
ట్రావెలింగ్ అలవెన్సు, ఇన్సెంటివ్ ఇవ్వబడును.
ఆసక్తి గలవారు మీ వివరాలని ఈ క్రింది నెంబర్ కి వాట్సాప్ చేయగలరు.
7660027683, 91549 58315

# అప్పులు చేశాం.. వడ్డీలు కట్టలేకపోతున్నాం

**ఇల్లు ఇవ్వరు.. డబ్బులూ తిరిగి చెల్లించరు!**

**టిడ్కో గృహాల లబ్ధిదారుల ఆగ్రహం**

**టీడీపీ ఆధ్వర్యంలో చింతల వద్ద నిరసన**

**భారీగా హాజరైన మహిళలు**

**టీడీపీ అధికారంలోకి రాగానే ఇస్తామన్న జనార్దన్**

**లబ్ధిదారుల పేరుతో వైసీపీ రూ.7.73 కోట్లు దోచుకుందని ధ్వజం**

**యరజర్ల వద్ద పట్టాల పేరుతో బాలినేని బంధువు విల్లాలకు మట్టి**



'చంద్రబాబు పుణ్యమా అని సొంతిల్లు వస్తుందని ఆశపడ్డాం. పుస్తెలు తాకట్టు పెట్టాం. అప్పులు చేశాం. వేల రూపాయలు చెల్లించాం. ఇంకో నెలలో ఇళ్లలో చేరుతామని ఆనందపడేలోపు మాయదారి వైసీపీ ప్రభుత్వం వచ్చింది. నాలుగున్నరేళ్లుగా ఒక్క పని కూడా చేయలేదు. ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదు. ఈ ప్రభుత్వం ఎప్పుడు పోతుందో' అని టిడ్కో ఇళ్ల లబ్ధిదారులు శాపనార్థాలు పెట్టారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శనివారం చింతల సమీపంలోని టిడ్కో ఇళ్ల వద్ద 'లబ్ధిదారులకు భరోసా' కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా భారీ సంఖ్యలో హాజరైన లబ్ధిదారులు, మహిళలు వైసీపీ తీరుపై మండిపడ్డారు.ఒంగోలు (కార్పొరేషన్), డిసెంబరు 30 : ప్రభుత్వ తీరుపై టిడ్కో లబ్ధిదారులు తీవ్ర ఆక్రోశం వ్యక్తం చేశారు. సొంతింటి కలను దూరం చేసిందని ఆగ్రహించారు. టీడీపీ ఆధ్వర్యంలో చింతల వద్ద నిర్వహించిన కార్యక్రమంలో పలువురు తమ ఆవేదనను వెళ్లగక్కారు. 'ఒక్కొక్కరం రూ.లక్ష వరకు చెల్లించాం. ఇప్పుడు రెండు లక్షలకుపైగా వడ్డీలు కట్టాం. ఇదీ చాలక మా పేరుతో బలవంతంగా బ్యాంకు రుణాలకు సంతకాలు పెట్టించుకున్నారు. ఆ డబ్బులతో ఒక్క పనీచేయలేదు. దీంతో చేసిన అప్పులకు వడ్డీలు చెల్లించలేక, బ్యాంకుల్లో రుణాలకు నోటీసులు, ఒత్తిళ్లు భరించలేక దిక్కుతోచని స్థితిలో ఉన్నామని' వాపోయారు. ఒకవైపు ధరల భారం, మరోవైపు కరెంటు బిల్లుల మోత, ఇంకోవైపు అప్పుల భయంతో అల్లాడిపోతున్నామన్నారు. ఇలాంటి దిక్కుమాలిన ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదని వారు వాపోయారు. రాబోయే ఎన్నికల్లో చంద్రబాబును గెలిపించుకుంటేనే అందరికీ ఇళ్లు వస్తాయని, అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని వారు అన్నారు. **టీడీపీతోనే టిడ్కో ఇళ్లు**: పట్టణ పేదలకు పక్కా ఇల్లు కట్టించి ఇవ్వాలని గత టీడీపీ హయాంలో ప్రతిష్ఠాత్మకంగా టిడ్కో ఇళ్ల నిర్మాణం చేపడితే వైసీపీ వచ్చాక లబ్ధిదారుల పేరుతో లక్షల రూపాయలను రుణాలుగా తీసుకొని దోచేసిందని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామచర్ల జనార్దన్ ధ్వజమెత్తారు. ఇప్పుడు లబ్ధిదారులు చెల్లించిన డబ్బులు రాక, వడ్డీలు కట్టుకోలేక, బ్యాంకు ఒత్తిళ్లు భరించలేక ఆర్థికంగా అల్లాడిపోతున్నారన్నారు. టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు స్వాధీనం చేయాలని డిమాండ్ చేస్తూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలోశని వారం కొత్తపట్నం రోడ్డులోని చింతల వద్ద లబ్ధిదారులతో కలిసిని రసన చేపట్టారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షుడు కొఠారి నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన సభలో దామచర్ల మాట్లాడారు. ప్రజలకు పట్టాలు ఇస్తే ఇళ్ల నిర్మాణానికి ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయనే ఉద్దేశంతో అప్పటి టీడీపీ ప్రభుత్వం ఇల్లు నిర్మించి ఇవ్వాలని భావించిందన్నారు. అందుకు సంబంధించి షేర్‌వాల్ టెక్నాలజీతో చింతల, కొప్పోలు వద్ద టిడ్కో ఇళ్ల నిర్మాణం చేపట్టి 75 శాతం పూర్తి చేసినట్లు చెప్పారు. ఒంగోలు పరిధిలో సుమారు 16వేల మందికి ఇళ్లు ఇవ్వాలని భావించి, అర్హులైన వారందరికీ ఇల్లు కేటాయించామన్నారు. అయితే ఒక్కచాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్‌మోహన్ రెడ్డి టిడ్కో ఇళ్లపై నిర్లక్ష్యం చూపారన్నారు. లబ్ధిదారులకు ఇళ్లు ఇవ్వకపోగా, వారి పేరుతో బ్యాంకుల్లోరూ.7.73 కోట్ల రుణాలు తీసుకుని దోచుకున్నారని ఆరోపించారు. ఒంగోలు ఎమ్మెల్యేగా ఉన్న బాలినేని.. సీఎం బంధువుగా చెప్పుకుంటున్నారే తప్ప నియోజకవర్గ ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. ప్రతిసారీ ఎన్నికల సమయంలో పట్టాల పంపిణీ పేరుతో మాయమాటలు చెప్పి, ప్రజలను మోసం చేయడం ఆయనకు ఆనవాయితీ అని విమర్శించారు.గతంలో యరజర్ల వద్ద ఐరన్ ఓర్‌లో పట్టాలని చెప్పి కోట్ల రూపాయలతో చదును చేయించి, ఆ మట్టిని తన వియ్యంకుడి విల్లాలకు తరలించిన బాలినేని.. తాజాగా పట్టాల పంపిణీకి రూ.200 కోట్లు ప్రభుత్వం నుంచి తీసుకువస్తానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పట్టాల కోసం రూ.200 కోట్లు తెచ్చే బాలినేని ఆ డబ్బులు టిడ్కో ఇళ్లకు కేటాయిస్తే అందరూ సంతోషంగా ఇళ్లల్లోకి చేరతారని అన్నారు. సాధ్యం కాని పట్టాల పేరుతో పదేపదే మోసం చేస్తున్నారని, ఇప్పటికైనా ప్రజలు ఆలోచించాల్సిన సమయం వచ్చిందన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. అధికారంలోకి రాగానే లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లను అప్పగిస్తామని, అదనంగా మరో 8వేల మందికి ఇళ్లను ఇస్తామని జనార్దన్ తెలిపారు.కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ మంత్రి శ్రీనివాసరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ కామేపల్లి శ్రీనివాసరావు, కార్పొరేటర్ దాచర్ల వెంకటరమణయ్య, వై వీ సుబ్బారావు, మహిళా నాయకులు ఆర్ల వెంకటరత్నం, నాళం నరసమ్మ, కుసుమకుమారి, రావుల పద్మజ తదితరులు పాల్గొన్నారు.అనంతరం నేతలు లబ్ధిదారులతో కలిసి టిడ్కో ఇళ్ల వద్దకు వెళ్లి పరిశీలించారు. అక్కడ దామచర్ల సెల్ఫీ చాలెంజ్ చేశారు.

## నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించిన మాచర్ల నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ జూలకంటి బ్రహ్మానంద రెడ్డి



కారంపూడి... డిసెంబర్31...ప్రజాపాలన....ప్రతినిధి :పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం కార్యకర్తల సమావేశంలో భాగంగా మండలాల వారీగా 2024 నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించిన మాచర్ల నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ జూలకంటి బ్రహ్మానందరెడ్డి అనంతరం కేక్ కట్ చేసి తెలుగుదేశం పార్టీ మరియు జనసేన పార్టీ కార్యకర్తలకు అభిమానులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బుస రామాంజనేయులు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాలి



బాపట్ల జిల్లా ప్రజపాలన డిసెంబర్ 30: బాబాయి హత్య కేసు కోడి కత్తి కేసు ఐదు సంవత్సరాలుగా పరిష్కరించ లేదు ఇసుక దోపిడీకి అడ్డాగా ఆంధ్రప్రదేశ్ను మార్చావు రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశావు పేదలకు అన్నం పెట్టే అన్నా క్యాంటీన్ లేకుండా చేశావు రైల్వే జోన్ కు భూ సేకరణ చేయలేకపోయావు వారంలో సిపిఎస్ రద్దు చేస్తానని మాట తప్పవు అంగన్వాడి సమస్యల పరిష్కరించలేకపోయావు ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించలేకపోయావు ఒక్క పరిశ్రమ కూడా తేకుండా రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో కూరుకు పోయేలాగా చేసినావు మద్యపాన నిషేధం చేసి మహిళకలలో ఆనందం అన్నావు అప్పుడే ఓట్లు అడుగుతానని మాట తప్పినావు నాడు నేడు పేరుతో స్కూళ్లకు రంగులు వేస్తూ నీ దోపిడీదారులకు దోచి పెట్టావు ఒక్క టీచర్ పోస్ట్ భర్తీ చేయలేదు రహదారులైతే ఎంత అధ్వానంగా ఉన్నాయో ఈ దుర్మార్గ పాలన పోయి ప్రజలకు మేలు చేసే చంద్రన్న పాలన రావాలి ఇట్లు మీ జీవన సరోజిని బాపట్ల పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి

# విద్యార్థి ఉద్యమాల్లో అలుపెరుగని పోరాటం

**ఎస్.ఎఫ్.ఐ జిల్లా ఉపాధ్యక్షులు వీరపోగు రవి**



పోరుమామిళ్ల : ప్రజా పాలన ప్రతినిధి విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాడుతున్న విద్యార్థి ఉద్యమ వేగు చుక్క భారత విద్యార్థి ఫెడరేషన్ 54వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పోరుమామిళ్ల మండలంలోని రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల వద్ద జెండాను ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వీరపోగు రవి ఆవిష్కరించారు. ఈ విధంగా రవిమాట్లాడుతూ... భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) 1970 అధ్యయనం పోరాటం నినాదంతో స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలుగా ఆవిర్భవించింది. అప్పటి నుండి ఇప్పటివరకు విద్యారంగా సమస్యల పరిస్కారం కోసం నిరంతరం పోరాడుతూ అనేక విజయాలు సాధించింది. ప్రస్తుతం కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి రాగానే దేశంలో విద్యా వ్యవస్థలో సమూల మార్పులు లక్ష్యంగా నూతన జాతీయ విద్యా విధానం 2020 విధానాన్ని తీసుకొచ్చి విద్యను ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, కాషాయకరణ చేసే విధంగా బిజెపి ప్రయత్నం చేస్తోంది. అంతేగాక శాస్త్రీయ విద్యతో ముందుకు వెళ్లకుండా అశాస్త్రీయ విద్యా విధానంతో మూఢత్వాన్ని అంధ విశ్వాసాలను పెంచి పోషించి సమాజాన్ని వెనక్కు నెట్టే ప్రయత్నం బిజెపి చేస్తుంది. విద్యలోకి మతాన్ని చొప్పించి విద్యా వ్యవస్థను పూర్తిగా విచ్ఛిన్నం చేయాలని పూనుకుంది. విద్యార్థుల మధ్య మతవిద్వేషాలను రెచ్చగొట్టి మత ఘర్షణలు సృష్టించి భయాందోళన వాతావరణాన్ని ప్రేరేపిస్తుంది. బిజెపి ఆర్ఎస్ఎస్ అజెండాతో మతతత్వ విధానాలతో విద్యా వ్యతిరేక విధానాలతో దేశానికి ప్రమాదాన్ని తీసుకొస్తున్న బిజెపి విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థులు అందరూ ఏకమై పోరాడాలి అందరికి నాణ్యమైన విద్య ఉపాధి అందేంతవరకు పేద మధ్యతరగతి విద్యార్థులు విద్యకు దూరం కాకుండా ప్రభుత్వ విద్యారంగం బలోపేతం చేసేంతవరకు నిరంతరం ఎస్.ఎఫ్.ఐ విద్యార్థుల పక్షాన నిలబడి విద్యార్థులకు అండగా నిలబడి గల్లీ నుండి ఢిల్లీ వరకు వీరోచిత పోరాటాలు నిర్వహిస్తుంది. అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మనోజ్, జిల్లా సహాయ కార్యదర్శి అజయ్, ఎస్.ఎఫ్.ఐ మండల నాయకులు విజయభాస్కర్, సుబ్బయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# చెలరేగిన సైబర్ నేరగాళ్లు



గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది (2023) నగరంలో చోరీ కేసులు తగ్గినప్పటికీ సొత్తు కోసం హత్య కేసులు కాస్త పెరిగాయి. అదేవిధంగా వైట్‌కాలర్ నేరాలు కూడా స్వల్పంగా పెరిగాయి. అయితే మొత్తంగా కేసులు, రోడ్డు ప్రమాదాలు, మహిళలపై వేధింపులు, దాడులు, అఘాయిత్యాలు తగ్గడం నగర పోలీసులకు ఊరట కలిగించింది. నగర పోలీస్ కమిషనరేట్ పరి?ధిలో గత ఏడాదితో పోల్చితే 2023లో కేసుల సంఖ్య దాదాపు 28 శాతం తగ్గింది. అయితే ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ కుటుంబసభ్యులను రౌడీషీటర్ హేమంత్‌తోపాటు అతడి గ్యాంగ్ కిడ్నాప్ చేయడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేకెత్తించింది. ఎంపీ భార్య, కుమారుడితోపాటు స్నేహితుడుని రెండు రోజులపాటు వారి ఇంట్లోనే బంధించినా బయటకు తెలియకపోవడం ఆశ్చర్యం కలిగించింది. నిందితులను పోలీసులు అరెస్టు చేసినప్పటికీ...కిడ్నాప్ వ్యవహారం పోలీసుల ప్రతిష్టకు మచ్చగానే మిగిలిపోయింది. ఇక 2022లో అన్నిరకాల కేసులు కలిపి 4,494 కేసులు నమోదైతే, ఈ ఏడాది 3,513కి తగ్గాయి. గత ఏడాది 39 హత్యలు నమోదైతే, ఈ ఏడాది 24కి తగ్గాయి. సొత్తుకోసం హత్యలు గత ఏడాది ఒకటి జరిగితే ఈ ఏడాది మూడుకి పెరిగాయి. అత్యాచారం కేసులు గత ఏడాది 127 కేసులు నమోదైతే, ఈ ఏడాది 78కి తగ్గాయి. వైట్‌కాలర్ నేరాలు గత ఏడాది 721 నమోదైతే ఈ ఏడాది స్వల్పంగా (723) పెరిగాయి.మహిళలపై దాడులు, అఘాయిత్యాలకు సంబంధించిన కేసులు కూడా ఈ ఏడాది తగ్గాయి. కట్నం కోసం గత ఏడాది 721 కేసులు నమోదుకాగా, ఈ ఏడాది 487 కేసులు నమోదయ్యాయి.చిన్నారులపై దాడులు, అఘాయిత్యాలు, వేధింపులకు సంబంంధించిన కేసులు గత ఏడాది 131 కేసులు నమోదుకాగా, ఈ ఏడాది 94 కేసులు నమోదయ్యాయి.గంజాయి రవాణాకు సంబంధించిన కేసులు కూడా ఈ ఏడాది స్వల్పంగా తగ్గాయి. గత ఏడాది 255 కేసులు నమోదుచేసి, 737 మందిని నిందితులుగా గుర్తించి వారిలో 636 మందిని అరెస్టు చేశారు. ఈ ఏడాది 224 కేసుల్లో 737 మందిని నిందితుతులుగా గుర్తించి 636 మందిని అరెస్టు చేశారు.సైబర్‌క్రైమ్‌కు సంబంధించిన ఈ ఏడాది కేసులు తగ్గినప్పటికీ బాధితులు పోగొట్టుకున్న సొమ్ము విలువ మాత్రం గణనీయంగా పెరిగింది. గత ఏడాది 610 సైబర్‌కేసులు నమోదుకాగా బాధితులు రూ.16.33 కోట్లు పొగొట్టుకున్నారు. ఈ ఏడాది 410 కేసులు మాత్రమే నమోదైనప్పటికీ రూ.31.79 కోట్లు సొత్తును బాధితుల ఖాతాల నుంచి నేరగాళ్లు దోచుకున్నారు.రోడ్డు ప్రమాదాలు గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది తగ్గాయి. గత ఏడాది 1353 రోడ్డు ప్రమాదాలు జరిగితే వాటిలో 358 మంది ప్రాణాలు కోల్పోగా 1,273 మంది గాయపడ్డారు. ఈ ఏడాది 1,158 రోడ్డు ప్రమాదాలు జరిగితే 317 మంది ప్రాణాలు కోల్పోగా, 1,273 మంది గాయపడ్డారు. డ్రంకన్‌డ్రైవ్‌కు సంబంధించి గత ఏడాది 9,667 కేసులు నమోదుచేయగా, ఈ ఏడాది 18,979 కేసులు నమోదుచేశారు. మైనర్ డ్రైవింగ్‌కి సంబంధించి గత ఏడాది 106 కేసులు నమోదుచేయగా, ఈ ఏడాది 227 కేసులు నమోదుచేశారు. ఆయా ఉల్లంఘనలకు పాల్పడినవారి నుంచి అపరాధ రుసుము కింద వసూలుచేసిన మొత్తం కూడా గణనీయంగా పెరగడం విశేషం.నగరంలో చోరీలకు కూడా పోలీసులు సమర్థంగా అడ్డుకట్ట వేయగలిగారు. గత ఏడాది సొత్తు చోరీలకు సంబంధించి 894 కేసులు నమోదుకాగా, ఈ ఏడాది 666 కేసులు నమోదయ్యాయి. గత ఏడాది చోరీల కారణంగా రూ.5.93 కోట్లు సొత్తుని దొంగలు ఎత్తుకుపోగా, ఈ ఏడాది రూ.5.16 కోట్లు దొంగిలించారు.

# సి.పి.ఐ( ఎం.ఎల్) జనశక్తి కేంద్ర కమిటీ నాయకులు కామ్రేడ్ కే.ఆర్. మాధవన్ సంతాప సభ



గోకవరం ప్రజా పాలన డిసెంబర్ 31: గోకవరం మండలం గ్రామంలో రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సి.పి.ఐ (ఎం.ఎల్) జనశక్తి కేంద్ర కమిటీ కార్యదర్శివర్గ సభ్యులు, కేరళ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కె.ఆర్ మాధవన్ (73) సంతాప సభ నిర్వహించారు. ముందుగా కామ్రేడ్ మాధవన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి తమ సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ కామ్రేడ్ మాధవన్ (వయస్సు 73)డిసెంబర్ 29 ,2023 తేదీన "క్రానిక్ లివర్" వ్యాధితో మరణించాడన్నారు. ఆయన మరణం పార్టీకి, విప్లవోద్యమానికి తీరని లోటన్నారు. ఆయన మరణానికి తమ సంతాపాన్ని ప్రకటిస్తూ ,కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.కేరళ రాష్ట్రంలో త్రిశూర్ జిల్లాలో 1951వియ్యూరు లో జన్మించి , తన 18 వ ఏట నక్సల్ బరి ప్రభావంతో "జైలు వర్డర్ " ఉద్యోగాన్ని వదులుకొని, నక్సల్బరి ముద్దు బిడ్డగా ప్రారంభమై గోదావరి లోయ, కరీంనగర్ పోరాటాలలో క్రియాశీలకంగా పోరాడారని, నిరంతర అధ్యయన శీలీ గా, విప్లవ సిద్ధాంత కర్తగా, అద్భుతమైన వక్తగా గుర్తింపు పొందాడన్నారు. "చేంగోడీ"(ఎర్రజెండా) మలయాళ పత్రిక సంపాదకుడిగా ఆదివాసి ఉద్యమాలతో, జనశక్తి సాయుధ పోరాట రాజకీయాలతో ఆదర్శ నాయకుడిగా కొన సాగాడని, రాజ్య హింసను తట్టుకుని, ఎన్నో నిర్బంధాలు, కేసులను ఎదుర్కొని పీడిత ప్రజల విముక్తి కోసం పోరాడారని కొనియాడారు. వారి ఆశయాలను కొనసాగించాలని, అప్పుడే కామ్రేడ్ మాధవ్ అన్నకు మనం అర్పించే నిజమైన నివాళులు అన్నారు. పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి పి. శ్రీకాంత్, గోలి ముసలయ్య, కత్తులు వెంకటేశులు, పల్లె రాజు, అంచూరి గన్నమ్మ, వడ్లపాటి వెంకటలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# 2024: ముందున్నది మహా సమరం

ఇజ్రాయిలీ వార్ మెషిన్ గాజాలో పాలస్తీనీయులను ఊచకోత కోస్తున్న కారు చీకట్లతో 2023 సంవత్సరం ముగుస్తోంది. దాదాపు మూడు నెలలుగా గాజాపై ఇజ్రాయెల్ సాగిస్తున్న క్రూరమైన దురాక్రమణపూరిత దాడులకు ఇంతవరకు (డిసెంబర్ 23 వరకు) 21,672 మంది మరణించారు, వీరిలో 8,000కి పైగా పిల్లలే ఉన్నారు.మరో 56,165 మంది గాయపడ్డారు బాంబు దాడుల్లో కుప్పకూలిన భవన శిథిలాల కింద సమాధి అయినవారు ఎంత మంది ఉంటారో చెప్పలేని స్థితి.

పాలస్తీనియన్లపై ఇజ్రాయెల్ చేస్తున్న యుద్ధానికి అమెరికా పూర్తిగా మద్దతు ఇస్తున్నది. అక్టోబర్ 7న ఘర్షణ ప్రారంభమైనప్పటి నుండి ఇజ్రాయెల్‌కు పెద్దయెత్తున ప్రాణాంతకమైన ఆయుధాలు, సామగ్రిని పంపింది. ఇప్పటికీ పంపిస్తున్నది. తక్షణమే కాల్పుల విరమణను కోరే ఏ తీర్మానాన్నీ ఐరాస భద్రతామండలిలో అమెరికా అనుమతించడం లేదు. తన వీటో పవర్‌ను ఉపయోగించి వాటిని అడ్డుకుంటున్నది. ఇజ్రాయెల్‌కు అమెరికా ప్రభుత్వం గట్టి మద్దతుగా నిలవడంలో ఎలాంటి ఆశ్చర్యం లేదు. కానీ, భారత్ తీసుకున్న వైఖరే విడ్డూరంగా ఉన్నది. ఇజ్రాయెల్ చర్యలకు పూర్తి మద్దతు ప్రకటించడం ద్వారా మోడీ ప్రభుత్వం ఆ దేశానికి అనుకూలంగా పూర్తిగా మొగ్గింది. ఆ మొగ్గు ఎంతవరకు వెళ్లిందంటే అక్టోబరులో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో కాల్పుల విరమణకు పిలుపునిచ్చిన తీర్మానానికి భారత్ మద్దతు నిరాకరించేంతదాకా వెళ్లింది. కాల్పుల విరమణకు పిలుపునిచ్చే తీర్మానం డిసెంబర్‌లో రెండవ సారి జనరల్ అసెంబ్లీ ముందుకు వచ్చినప్పుడు మాత్రం భారతదేశం అయిష్టంగానే దానికి అనుకూలంగా ఓటు వేసింది. అలా చేయకపోతే ఆసియాలో భారత్ ఒంటరిపాటు అయి ఉండేది. ఎందుకంటే ఆసియాలోని అన్ని దేశాలూ కాల్పుల విరమణకు అనుకూలంగా ఓటు వేశాయి.

2023 మోడీ ప్రభుత్వ రెండవ పర్యాయంలో చివరి సంవత్సరం అన్న విషయం తెలిసిందే. భారత ప్రజాస్వామ్యం, లౌకికవాదం, ఫెడరలిజానికి ఊపిరాడని స్థితిలో మరో ఏడాది గడిచిపోయింది. పార్లమెంటును కొత్త భవనంలోకి మార్చడం దాని కొత్త అవమానకరమైన స్థితికి ప్రతీక. ఈ ఏడాది చివరి పార్లమెంటు సమావేశంలో ప్రతిపక్షాలకు చెందిన 146 మంది పార్లమెంటు సభ్యులను సస్పెండ్ చేయడం పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని మోడీ ప్రభుత్వం ఎలా కుళ్లబొడుస్తున్నదో తెలియజేస్తున్నది.

భారత దేశ లౌకిక రాజ్య స్వభావాన్ని నాశనం చేసే ప్రక్రియ ఎంత వేగంగా సాగిపోతున్నదీ ఇది తెలియజేస్తున్నది. న్యాయవ్యవస్థ లోపాయికారీ సహకారంతో, కాశీ, మధురలోని అసలు మత ప్రదేశాలను సవాల్ చేసి, వాటిని తిరిగి తెరచి, పరిశీలించడం జరుగుతున్నది. . అయోధ్యలోని రామ మందిర ప్రారంభ కార్యక్రమాన్ని కొత్త సంవత్సరంలో ప్రభుత్వ ప్రాయోజిత వేడుకగా నిర్వహించబోతున్నది.

PEOPLE'S DEMOCRACY
THE WEEKLY PAPER OF THE COMMUNIST PARTY OF INDIA (MARXIST)

బిజెపి పాలిత రాష్ట్రాల్లో, మైనారిటీలను ద్వితీయ శ్రేణి పౌరుల స్థాయికి దిగజార్చేందుకు, ఆవు లేదా గొడ్డు మాంసం రవాణా చేస్తున్నారనో మరొకటనో ఆరోపించి వారిపై మూక దాడులు చేసి కొట్టి చంపడం లాంటివి నిత్యకృత్యంగా మారిపోయాయి.. ముస్లింలపై గో గూండాల దాడులకు బుల్డోజర్ ఒక సంకేతంగా మారింది.

మే నెల నుండి మణిపూర్ అత్యంత ఘోరమైన జాతి ఘర్షణలను చూసింది. ఏడు నెలల తర్వాత కూడా, లోయ, కొండ ప్రాంతాల మధ్య బఫర్ జోన్‌లో భద్రతా బలగాలతో మెయితీ, కుకీల మధ్య జాతి విభజన కొనసాగుతూనే ఉంది. ఈ ఆస్తుల విధ్వంసానికి బిజెపి ముఖ్యమంత్రి పక్షపాత రాజకీయాలే కారణం గనుక ఆయనే దీనికి బాధ్యత వహించాలి. అన్ని సామాజిక తరగతులతో చర్చలు జరిపి దీనికి రాజకీయంగా పరిష్కారం చూపడంలో కేంద్రం విఫలమైంది. సున్నితమైన జాతుల ప్రాంతంలో మెజారిటీ రాజకీయాల వల్ల జరిగే విధ్వంసానికి మణిపూర్ నిలువెత్తు నిదర్శనం.

2023లో ఫెడరలిజం తీవ్ర దాడికి గురైంది. ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల గవర్నర్లు రాష్ట్ర ప్రభుత్వాల వ్యవహారాల్లో మరింత దూకుడుగా జోక్యం చేసుకోవడం, చట్టాలు చేసే రాష్ట్ర శాసనసభ హక్కులను నిరాకరించడం వంటివి చేస్తున్నారు. ఆర్టికల్ 370 రద్దుపై సుప్రీం కోర్టు తీర్పు, జమ్మూ కాశ్మీర్ రాష్ట్రాన్ని కూల్చివేసి రెండు కేంద్రపాలిత ప్రాంతాలను ఏర్పాటు చేయడానికి రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ను ఉపయోగించడంపై తీర్పు ఇవ్వడానికి న్యాయమూర్తులు నిరాకరించడం వంటి చర్యలు ఫెడరల్ సూత్రాల దారుణ ఉల్లంఘనకు న్యాయపరమైన చట్టబద్ధత ముద్ర వేశాయి.

జిడిపి వృద్ధి గణాంకాలను ఉటంకిస్తూ ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ భారత్ అని మోడీ ప్రభుత్వం టామ్‌టామ్ వేసుకుంటోంది. కానీ, తలసరి జిడిపి పరంగా చూసే భారత్ 2023లో 2600 డాలర్లతో జి20 దేశాలలో అట్టడుగు స్థానంలో ఉంది. ఇంకా, ఏ వృద్ధి రేటు నమోదు అయినా అది పెరిగిన ఉపాధి కిందికి మారలేదు. తాజా సిఎంఐఇ డేటా ప్రకారం, ఈ ఏడాది అక్టోబర్‌లో నిరుద్యోగిత రేటు 10.05గా ఉంది, ఇది గడచిన 21 నెలల్లో అత్యధికం. అందులోనూ యువతలో నిరుద్యోగిత 23.22 శాతంగా ఉంది.

నిత్యావసర సరుకుల ధరలు, ముఖ్యంగా ఆహార పదార్థాల ధరలు ఆకాశాన్నంటుతూ పేద ప్రజల నడ్డి విరుస్తున్నాయి. వాస్తవ వేతనాలు క్షీణించడం, ఆకాశాన్నంటుతున్న ధరలు, అంతులేని నిరుద్యోగంతో ప్రపంచ ఆకలి సూచీలో భారతదేశం యొక్క ర్యాంకింగ్ 125 దేశాలలో 111కి పడిపోయింది.

కార్పొరేట్-కమ్యూనల్ అపవిత్ర పొత్తు 2023లో కొట్టొచ్చినట్టు కనిపించింది. హిండెన్‌బర్గ్ రీసెర్చ్ కంపెనీ అదానీ గ్రూప్ కార్పొరేట్ మోసాన్ని, స్టాక్ మానిప్యులేషన్‌ను బయటపెట్టడంతో అది అంతర్జాతీయ వార్తగా మారింది. కానీ మోడీ ప్రభుత్వం నిస్సిగ్గుగా గౌతమ్ అదానీకి రక్షణగా నిలిచింది. తనకు అత్యంత సన్నిహితుడైన ఆశ్రిత పెట్టుబడిదారునిపై తీవ్రమైన దర్యాప్తు జరపడానికి మొండిగా నిరాకరించింది. అదానీపై దాడిని భారతదేశంపై దాడిగా హిందూత్వ ప్రభుత్వం భావిస్తున్నది. మోడీ ప్రభుత్వం బడా పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం మోడీ ప్రభుత్వం పాటుపడుతున్నది. దీని ఫలితంగా ఆదాయ, సంపద అసమానతలు శిఖర స్థాయికి చేరాయి. జనవరి 2023లో విడుదల చేసిన ఆక్స్‌ఫామ్ నివేదిక ప్రకారం , సంపన్నులైన ఒక శాతం మంది దేశ సంపదలో 40 శాతానికి పైగా కలిగి ఉన్నారు, అయితే జనాభాలో సగం దాకా ఉన్న అట్టడుగు ప్రజానీకం కేవలం 3 శాతం మాత్రమే పంచుకున్నారు.

2023లో అణచివేత సాధనాలకు మరింత పదును పెట్టడం ప్రతిపక్షాలను లక్ష్యంగా చేసుకుని కేంద్ర దర్యాప్తు సంస్థలను పెద్ద యెత్తున దుర్వినియోగపరచడం జరిగింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్, ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌ల దాడులు, అరెస్టులు అధికార పార్టీ చేతుల్లో అస్త్రాలుగా మారాయి.

మొన్నటి పార్లమెంటు శీతాకాల సమావేశాల ముగింపులో ప్రతిపక్షం లేకుండానే, మూడు కొత్త క్రిమినల్ చట్ట బిల్లులను ఆమోదించారు. దీంతో వలసవాద వారసత్వ అవశేషాలను తొలగించేసినట్లు చెప్పారు. నిజానికి ఇది వలసరాజ్యాన్ని పున ప్రతిష్ఠించే మరో రూపమే. కొత్త క్రిమినల్ చట్టాలలో పౌరుల ప్రాథమిక భద్రతలను తొలగించి, పోలీసు రాజ్యాన్ని రుద్దే అనేక నిబంధనలు ఉన్నాయి.

ఈ కార్పొరేట్ - మతతత్వ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మికులు, కర్షకులు పోరాడుతున్నారు. కార్మిక, కర్షక వర్గాలకు ప్రాతినిధ్యం వహించే కేంద్ర కార్మిక సంఘాలు సంయుక్త కిసాన్ మోర్చా కలసి సెప్టెంబర్‌లో నిర్వహించిన ఉమ్మడి సదస్సు నవంబర్‌లో మూడు రోజుల మహా పడావ్ పిలుపునిచ్చాయి . ఈ ఉమ్మడి నిరసన చర్యకు ముందు దేశంలోని వివిధ ప్రాంతాలలో వివిధ వర్గాల కార్మికులు రైతుల అనేక పోరాటాలు నిర్వహించారు. బిజెపి ప్రభుత్వ నయా ఉదారవాద విధానాలకు వ్యతిరేకంగా దేశంలో చాలా చోట్ల వివిధ సెక్షన్ల కార్మిక, రైతు పోరాటాలు అనేకం జరిగాయి.

2023 చివరి సగంలో ప్రతిపక్ష పార్టీలు కలిసి 28 పార్టీలు కలసి ఇండియా వేదికగా ఏర్పడ్డాయి. 2024 ఏప్రిల్-మే నెల్లో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో బిజెపికి వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడటమే ప్రతిపక్షాల కలయిక లక్ష్యం. ఇది రాజ్యాంగ మౌలిక లక్షణాలైన ప్రజాస్వామ్యం, లౌకికవాదం, ఫెడరలిజం పరిరక్షణకు సాగించే పోరాటం.

కొత్త సంవత్సరం 2024, భారతదేశ భవిష్యత్తును నిర్ణయించే ఓ మహా సమరానికి సాక్షిగా నిలవనుంది.

(డిసెంబర్ 31, 2023)

## పార్వతీపురం మున్సిపల్ కార్యాలయం వద్ద ఉద్రికత్త



పార్వతీపురం టౌన్, డిసెంబరు 30: పార్వతీపురం మున్సిపల్ కార్యాలయంలో ఓ వైసీపీ కౌన్సిలర్ రెచ్చిపోయారు. తన అనుచరులతో కలిసి టీడీపీ కౌన్సిలర్‌పై విచక్షణారహితంగా దాడికి తెగబడ్డారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. వివరాల్లోకి వెళ్తే.. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శనివారం సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ కౌన్సిలర్లు తాగునీరు, పారిశుధ్య నిర్వహణపై ప్రశ్నించారు. పట్టణాభివృద్ధిపై మున్సిపల్ చైర్‌పర్సన్ గౌరీశ్వరీ, ఎక్స్ అఫిషియో సభ్యులు, ఎమ్మెల్యే జోగారావు, వైసీపీ కౌన్సిలర్లను నిలదీశారు. దీంతో కొంతమంది వైసీపీ కౌన్సిలర్లు టీడీపీ కౌన్సిలర్లు డి.శ్రీదేవి, నారాయణరావు, వెంకటరావు, గౌరునాయుడు, సరితతో వాగ్వాదానికి దిగారు. అయితే వైసీపీ కౌన్సిలర్ల వ్యవహార శైలి నచ్చక సమావేశ మందిరం నుంచి టీడీపీ కౌన్సిలర్లు బయటకు వచ్చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ చాంబర్ సమీపంలో విలేకరులతో వారు మాట్లాడుతుండగా.. ఇంతలో అధికార పార్టీకి చెందిన 25వ వార్డు వైసీపీ కౌన్సిలర్ ఎన్.సుధీర్ (నల్ల చొక్కా ధరించిన వ్యక్తి) సమావేశం నుంచి బయటకు వచ్చి. 'నేను సారా వ్యాపారం చేస్తూన్నానంటూ ప్రచారం చేస్తావా'? అని తన అనుచరులతో కలిసి 8వ వార్డు టీడీపీ కౌన్సిలర్ నారాయణరావుపై ఇష్టారాజ్యంగా దాడి చేశారు. ఇద్దరిని చెరోవైపు తోటి కౌన్సిలర్లు, ఇతర నాయకులు పంపించారు. నారాయణరావు సమావేశ మందిరం మెట్లు దిగి కిందకు వెళుతుండగా సుధీర్ తన అనుచరులతో నారాయణరావును పట్టుకుని దాడి చేసి కిందకు నెట్టారు. ఆ సమయంలో నారాయణరావు త్రుటిలో ప్రాణాపాయం నుంచి బయట పడ్డారు. మెట్లు మీద నుంచి తోసినప్పుడు అదుపుతప్పి కింద పడితే ప్రాణాపాయం జరిగేది. అయితే ఆ సమయంలో వారి మధ్య మళ్లీ తోపులాట, వాగ్వాదం జరిగింది. ఎవరెంత చెప్పినా నారాయణరావు షర్ట్ కాలర్‌ను సుధీర్ వదలలేదు. చివరకు అధికా ర, ప్రతిపక్ష కౌన్సిల్ సభ్యులంతా వచ్చి అడ్డుకోవడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. ఇంతలో పట్టణ పోలీసులు రంగప్రవేశం చేసి ఇరు వర్గాలను శాంతింపజేశారు. ఎమ్మెల్యే అలజంగి జోగారావు ముఖ్య అనుచరునిగా పేరొందిన కౌన్సిలర్ సుధీర్ టీడీపీ కౌన్సిలర్‌పై దాడి చేయడం రాజకీయ దుమారం రేపింది. కౌన్సిలర్ల మధ్య జరిగిన గొడవలో బయట వ్యక్తి సుధీర్ అనుచరుడు టీడీపీ కౌన్సిలర్‌పై దాడి చేసిన పరిస్థితి చూస్తే ముందస్తుగానే దాడి ప్రణాళిక రూపొందించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాగా ఇరు పక్షాలు పోలీస్ స్టేషన్‌లో పరస్పర ఫిర్యాదులు చేసుకున్నారు. 25వ వార్డు వైసీపీ కౌన్సిలర్ సుధీర్ తనపై దాడి చేశారని టీడీపీ కౌన్సిలర్ నారాయణరావు పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే తనపై 8వ వార్డు కౌన్సిలర్ నారాయణరావు దాడి చేయడమే కాకుండా కులం పేరుతో దుషించాడంటూ మరోవైపు వైసీపీ కౌన్సిలర్ సుధీర్ ఫిర్యాదు చేయడం కొనమెరుపు. **అరాచక పాలనకు నిదర్శనం..** మున్సిపల్ కార్యాలయంలో ఒక టీడీపీ కౌన్సిలర్‌పై వైసీపీ కౌన్సిలర్‌తో పాటు ఆయన అనుచరులు దాడి చేయడాన్ని టీడీపీ నేతలు ఖండించారు. వైసీపీ అరాచక పాలనకు ఇది నిదర్శనమన్నారు. పార్వతీపురం పట్టణాభివృద్ధిపై ప్రశ్నిస్తే దాడి చేయడం ఎంతవరకు సమంసజమని మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ శ్రీదేవి, ఇతర టీడీపీ కౌన్సిలర్లు, నేతలు ప్రశ్నించారు. దాడికి పాల్పడిన వైసీపీ కౌన్సిలర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. **తీవ్రంగా ఖండిస్తున్నాం..** ప్రశాంతతకు నిలయమైన పార్వతీపురాన్ని వైసీపీ నేతలు రౌడీ రాజ్యంగా మారుస్తున్నారని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బోనెల విజయచంద్ర ఆరోపించారు. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన తెలిపారు. శనివారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ.. ఎమ్మెల్యే జోగారావు సమావేశ మందిరంలో ఉంటుండగానే వైసీపీ కౌన్సిలర్ సుధీర్.. టీడీపీ కౌన్సిలర్‌పై దాడి చేయడం దారుణమన్నారు. ప్రణాళిక ప్రకారమే ఇదంతా చేసినట్లుగా తెలుస్తోందన్నారు. టీడీపీలో కీలకంగా వ్యవహరిస్తున్న కౌన్సిలర్ నారాయణరావుపై వైసీపీ నాయకులు కక్ష కట్టారని తెలిపారు. ఎమ్మెల్యే జోగారావు, వైసీపీ కౌన్సిలర్ సు?ధీర్ వల్ల టీడీపీ కౌన్సిలర్ నారాయణరావుకు ప్రాణహాని ఉందని ఆయన ఆరోపించారు. వైసీపీకి ఓట్లు వేయకపోతే ప్రజలకు కూడా కొడతారా? అని ప్రశ్నించారు. తమ పార్టీ నేతలకు ఏం జరిగినా వైసీపీ ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని చెప్పారు. వైసీపీ కౌన్సిలర్ సుధీర్‌పై గతంలోనే కేసులు ఉన్నాయని వాటిపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. టీడీపీ నేతలు, కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదన్నారు. కౌన్సిలర్ నారాయణరావుపై జరిగిన దాడిని ఆధారాలతో సహా పోలీసులకు ఫిర్యాదు చేశామని చెప్పారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. మాజీ సైనికుడు, టీడీపీ కౌన్సిలర్‌కు నారాయణరావుకు న్యాయం చేయాలని కోరారు.

**దాడి అప్రజాస్వామికం** పార్వతీపురంటౌన్: పట్టణాభివృద్ధిపై మున్సిపల్ సాధారణ సమావేశంలో ప్రశ్నించిన 8వ వార్డు టీడీపీ కౌన్సిలర్ కోరాడ నారాయణరావుపై అధికార పార్టీకి చెందిన 25వ వార్డు కౌన్సిలర్ ఎన్.సుధీర్ దాడికి పాల్పడడం అప్రజాస్వామికమని కాపు సంఘం నాయకులు అన్నారు. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇందుకు నిరసనగా శనివారం రాత్రి పార్వతీపురంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఆ సంఘం నాయకులు సీతారాం, వెంకటేష్, ఆర్.శివకుమార్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలు, అభివృద్ధిపై అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, అధికారులను ప్రతిపక్ష సభ్యులు ప్రశ్నించడం సహజమన్నారు. అంతమాత్రాన ప్రశ్నించే పాలకవర్గ సభ్యులపై దాడులకు పాల్పడడం ఎంతవరకు సమంజసమన్నారు. నారాయణరావుపై దాడి చేసిన సుధీర్, అతని అనుచరులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. **రాజీనామా చేస్తా..** ఈ రోజు తన తోటి పాలకవర్గ సభ్యుడిపై దాడి చేశారని, రేపు తనపై దాడి జరిగితే ఎవరూ పట్టించుకోరనే అనుమానంతో వైసీపీకి రాజీనామా చేస్తున్నట్లు ఒకటో వార్డు కౌన్సిలర్ రణభేరి శివకుమార్ విలేకరుల ముందు స్పష్టం చేశారు.

## వస్తాయో..రావో?



కొత్త సంవత్సరంలో పింఛన్ మొత్తం పెంచుతున్నట్లు వైసీపీ సర్కారు ప్రకటనలు గుప్పిస్తోంది. లబ్ధిదారులకు జనవరిలో రూ.3 వేల వరకు పింఛన్ అందించనున్నట్లు చెబుతోంది. అయితే క్షేత్రస్థాయిలో పరిస్థితి మరోలా ఉంది. నూతనంగా పింఛన్ పొందేందుకు సర్కారు సవాలక్ష నిబంధనలు విధించింది. దీంతో దరఖాస్తు చేసుకున్న వారు లబోదిబోమంటున్నారు. వివిధ సామాజిక పింఛన్ల కోసం జిల్లాలో 9,709 మంది దరఖాస్తు చేసుకున్నారు. అయితే ఇప్పటివరకు సుమారు 3 వేల దరఖాస్తులే పరిశీలనకు వచ్చాయి. పింఛన్ల అర్హుల జాబితా ఇంకా వెల్ఫేర్ అసిస్టెంట్లకు చేరలేదు. దీంతో జనవరి నుంచి కొత్త పింఛన్లు వస్తాయో.. రావో అన్న ఆందోనళలో దరఖాస్తుదారులు ఉన్నారు. పెంచిన పింఛన్ మొత్తం అందుకుంటామో..లేదోనని మథనపడుతున్నారు. గతంలో పింఛన్ కోసం ఆధార్, రైస్ కార్డు కాపీలతో పాటు ఆధార్ హిస్టరీ, కుల ధ్రువీకరణ, ఆదాయ పత్రాలను అందించేవారు. అయితే నూతనంగా వాటికి తోడు విద్యుత్ మీటరు బిల్లు, ఓటరు కార్డులను జతపర్చాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ప్రస్తుతం మంజూరు చేసిన కొత్త గుర్తింపు కార్డు ఇవ్వాలని సచివాలయ సిబ్బంది సూచించడంతో పలువురు బీఎల్‌వోల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. సంబంధిత పింఛన్ల మంజూరుపై ఉన్నతాధికారుల నుంచి అవసరమైన ఆదేశాలు రాకపోవడంతో మరోవైపు సచివాలయ సిబ్బంది తలలు పట్టుకుంటున్నారు. సచివాలయంలోని లాగిన్‌లోకి సంబంధిత లబ్ధిదారుని వివరాలు సేకరించిన తర్వాత పింఛన్ మంజూరుకు ఎంపీడీవో లాగిన్‌కు సిఫారసు చేస్తారు. వాటిని ఎంపీడీవో పరిశీలించిన తర్వాత ఆయా దరఖాస్తులను అమరావతిలో సెర్ప్ కార్యాలయానికి పంపిస్తారు. పింఛన్ల మంజూరు అక్కడే జరగాల్సి ఉంది.కాగా జిల్లా కేంద్రంలోని డీఆర్‌డీఏ కార్యాలయంలో దీనికి సంబంధించి ఎటువంటి వివరాలు లేవు. ఆన్‌లైన్‌లో నమోదైన పింఛన్ దరఖాస్తుదారుల వివరాలు ప్రస్తుతం కంప్యూటర్‌లో కనిపించడం లేదు. దీంతో పింఛన్లు ఎవరికి మంజూరవుతాయో లేదో? తెలియని పరిస్థితి నెలకొంది. కాగా గత నెలలో జిల్లా పరిధిలోని 15 మండలాలు, 3 అర్బన్ పరిధిలో 1,44,378 మందికి పలు రకాల పింఛన్లు మంజూరయ్యాయి. వీరికి జనవరి నుంచి రూ.3 వేలు చొప్పున అందించనున్నారు. కొత్త సంవత్సరంలో జనవరి 1 నుంచి 8వ తేదీ వరకు పంపిణీ చేయాలని ఆదేశాలు అందాయి. కాగా నిధుల సమస్య నేపథ్యంలో పెంచిన పింఛన్ సొమ్ము పంపిణీ ఎలా? అని సచివాలయ సిబ్బంది ఆందోళన చెందుతున్నారు. మరోవైపు అర్హత ఉండి పింఛన్ రాని వారికి సమాధానం ఏమి చెప్పాలో తెలియక వారు తికమకపడుతున్నారు.అర్హుల దరఖాస్తులను నిబంధనల మేరకు పరిశీలించి పింఛన్ల మంజూరు కోసం ఆయా మండలాల ఎంపీడీవోలు జాబితాలను పంపిస్తున్నారు. ఆ వివరాలను ఉన్నతాధికారులకు నివేదిస్తున్నాం. అర్హత ఉండి తప్పిదాలు జరిగితే సంబంధిత సిబ్బందిపై చర్యలు చేపడతాం. దరఖాస్తు చేసుకున్న పింఛన్‌దారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. అర్హులందరికీ పింఛన్లు మంజూరవుతాయి.

## పేరుకుపోయిన చెత్తాచెదారం

మడకశిరలో ఎక్కడిక్కడ పడి ఉన్న చెత్తచెదారం

పారిశుధ్య కార్మికుల సమ్మెతో పట్టణంలో అపరిశుభ్రత



మడకశిర టౌన, డిసెంబరు 30: మున్సిపల్ కార్మికులు సమ్మెలోకి వెళ్ల డంతో మడకశిర పట్టణంలో చెత్తచెదారం కదలడం లేదు. ఎక్కడ పడితే అక్కడే ఉండడంతో పట్టణ వాసులు తీవ్ర ఇబ్బందులు పడతున్నా రు. తమ పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కార్మి కులు సమ్మెలోకి వెళ్లారు. దీంతో మడకశిర పట్టణంలో పారిశుధ్య పనులు చేపట్టక పోవడం వల్ల ప్రధాన రహదారిపై ఎక్కడ పడితే అక్కడ చెత్త నిలిచిపోయింది. అమరాపురం ప్రధాన రహదారిలో పూర్తి స్థాయిలో చెత్త పడడంతో ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతురు. ప్రభుత్వం ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయక పోవడంతో సమస్య అధికమైందని పట్టణ వాసులు అందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలనీల్లో సైతం డ్రైనేజీల వద్ద చెత్త చెదారం పేరుకు పోయి ఎక్కడికక్కడ మురుగు నీరు రోడ్డు పైకి వస్తోంది. ప్రభుత్వం వెంటనే స్పందించి మున్సి పల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పట్టణవాసులు కోరుతున్నారు.

# సినిమా స్కోప్

## చాలా ఆనందంగా ఉన్నా : రష్మిక



'జీవితం గురించి కొన్నిసార్లు ఆగి ఆలోచించాలి. అదంతా ఎలా జరిగింది? ఎప్పుడు జరిగింది? అసలెందుకు ఇదంతా జరిగింది. వెనక్కి తిరిగి చూసుకుంటే ఎన్నో మలుపులు.. మైలురాళ్లు... ఏదైనా ఇప్పుడు నేను చాలా ఆనందంగా ఉన్నా. ఇదంతా జరిగినందుకు ప్రశాంతంగా, చాలా సంతోషంగా కూడా ఉంది' అని హీరోయిన్ రష్మిక వ్యాఖ్యానించారు. ఆమె నటించిన యానిమల్ సినిమా ఇటీవల విడుదలై హిట్ టాక్‌ను అందుకున్న విషయం తెలిసిందే. పుష్ప-2లో నటిస్తున్న ఆమె తాజాగా తన ఇన్‌స్టాలో చేసిన పోస్టు వైరలవుతోంది. 'సరైన వ్యక్తులతో ఉండటం వల్ల మీరు కొన్నిసార్లు ఆగి... దాన్ని గ్రహించాల్సి వుంటుందని తెలుసుకుంటారు' అని పేర్కొన్నారు.

## ప్రేక్షకుల అభిమానంతోనే : నయనతార



'రెండు దశాబ్దాలుగా సినీ పరిశ్రమలో ప్రేక్షకుల అభిమానంతో ముందుకు సాగుతున్నా. ఇండస్ట్రీలో నేను నిలబడటానికి అభిమానులే కారణం. నాకు బలమైన శక్తిగా, గుండె చప్పుడుగా నిలుస్తున్నారు' అని హీరోయిన్ నయనతార పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె తన కెరీర్ గురించి వివరాలతో కూడిన ఓ పోస్టు పెట్టారు. 'నా సినిమా జీవితం పరిపూర్ణం కావటానికి..75 సినిమాల మైలురాయిని దాటడానికి అభిమానుల ప్రోత్సాహకమే కారణం'గా పేర్కొన్నారు. బుల్లితెరపై యాంకర్‌గా కెరీర్‌ను ప్రారంభించిన నయనతార మలయాళంలో 'మనసినక్కరే' సినిమా ద్వారా సినీ రంగ ప్రవేశం చేశారు. పలు భాషల్లో నటించారు. ఆమె నటించిన జవాన్ ఇటీవల విడుదలైన విషయం తెలిసిందే.

## ఘనంగా వి.బి.ఎంటర్‌టైన్‌మెంట్స్ అవార్డులు



వి.బి.ఎంటర్‌టైన్‌మెంట్స్ వెండితెర అవార్డులు 2023 వేడుక అద్యంతం అద్భుతంగా జరిగింది.

ఈ వేడుకలో సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ, 'నటుడిగా మురళీమోహన్ 50 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం ఆనందంగా ఉంది. సినీ యాక్టర్‌గా, రాజకీయ నాయకుడిగా తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకున్నారు' అని చెప్పారు. 'నా 50 సంవత్సరాల నట జీవితాన్ని పురస్కరించుకుని 'నటసింహ చక్రవర్తి' బిరుదునివ్వడం చాలా ఆనందాన్ని కలిగిస్తోంది. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలం నుంచి నంది అవార్డులకున్న విశిష్టత మనకు తెలుసు. కానీ తెలుగు రాష్ట్రాలు రెండుగా విడిపోయిన తర్వాత ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు అవార్డుల గురించి పట్టించుకోవడమే మానేశారు. ఇన్ని సంవత్సరాలుగా పెండింగ్ ఉన్న అవార్డులను ఇవ్వడంతోపాటు ఇకనుంచి ప్రతి సంవత్సరం అవార్డ్స్ ఫంక్షన్ ఘనంగా జరిగేలా ఈ ప్రభుత్వం చూడాలని కోరుకుంటున్నాను' అని మురళీమోహన్ చెప్పారు.

వి బి ఎంటర్టైన్మెంట్స్ అధినేత విష్ణు బొప్పన మాట్లాడుతూ, 'ఈసారి వికలాంగులకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా చెక్కులు అందజేయడం చాలా ఆనందంగా ఉంది. ఈ సంవత్సరంతో పదో వార్షికోత్సవాన్ని దిగ్విజయంగా పూర్తి చేసుకున్నాం' అని అన్నారు.

> అవార్డుల అంశాన్ని సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడి మా గవర్నమెంట్ కచ్చితంగా ఇస్తుంది. తెలుగు రాష్ట్రాలు వేరైనా తెలుగు వాళ్ళు అందరం ఒకటే. గత కొన్ని సంవత్సరాలుగా ఇవ్వాల్సి ఉన్న అవార్డులు అన్నింటినీ కూడా కచ్చితంగా ఇస్తాం.
>
> - సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

## "సైంధవ్" కోసం "ఓజి".?

టాలీవుడ్ సినిమా మోస్ట్ లవబుల్ హీరో విక్టరీ వెంకటేష్ హీరోగా శ్రద్ధా శ్రీనాథ్ హీరోయిన్ గా యంగ్ అండ్ టాలెంటెడ్ దర్శకుడు శైలేష్ కొలను తెరకెక్కించిన భారీ పాన్ ఇండియా యాక్షన్ డ్రామా "సైంధవ్" కోసం అందరికీ తెలిసిందే. కేవలం వెంకీ మామ అభిమానులు మాత్రమే కాకుండా మూవీ లవర్స్ అంతా కూడా ఈ సినిమా కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.అయితే ఇపుడు అప్డేట్స్ ప్రమోషన్స్ తో సాలిడ్ బజ్ ని తెచ్చుకుంటున్న ఈ చిత్రంపై మరో క్రేజీ బజ్ వినిపిస్తుంది. ఈ సినిమా గ్రాండ్ ప్రీ రిలీజ్ ఈవెంట్ కోసం ది "ఓజి" పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ రాబోతున్నారు అని కొన్ని రూమర్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి. మరి ఇందులో ఎంతమేర నిజం ఉంది అనేది ఇంకా తెలియాల్సి ఉంది.ఒకవేళ వస్తే మాత్రం సైంధవ్ కి మరింత బూస్టప్ గా అది మారుతుంది అని చెప్పవచ్చు. ఇక దీనిపై అధికారిక క్లారిటీ ఇంకా రావాల్సి ఉంది. ఇక ఈ మాసివ్ ప్రాజెక్ట్ కి సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తుండగా నిహారిక ఎంటర్టైన్మెంట్స్ వారు నిర్మాణం వహిస్తున్నారు అలాగే ఈ జనవరి 13న గ్రాండ్ గా సినిమా రిలీజ్ కాబోతుంది.

## కల్కి.. ఓ ప్రత్యేక ప్రపంచంలో జరిగే కథ



నాగ్ అశ్విన్

'ప్రభాస్ 'కల్కి' కోసం కొత్త వరల్డ్‌ని బిల్డ్ చేశాం. ఇండియా ఫ్యూచర్ సిటీలు ఎలా ఉంటాయో ఈ సినిమాలో చూస్తారు. ప్రభాస్, అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దీపికా పదుకొనె ఫ్యాన్స్, ప్రేక్షకులు బాగా ఎంజాయ్ చేసేలా 'కల్కి' ఉంటుంది' అని డైరెక్టర్ నాగ్ అశ్విన్ చెప్పారు.

ప్రభాస్, నాగ్ అశ్విన్, వైజయంతి మూవీస్ కాంబినేషన్‌లో రూపొందుతున్న మైథాలజీ ఇన్స్పైర్డ్ ఫ్యూచరిస్ట్ సైన్స్ ఫిక్షన్ గ్లోబల్ ఫిల్మ్ 'కల్కి 2898 ఎడి'. వైజయంతీ మూవీస్ బ్యానర్‌పై అశ్వినీదత్ నిర్మిస్తున్నారు. తాజాగా దర్శకుడు నాగ్ అశ్విన్ ఐఐటీ బాంబేలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్నారు. టెక్ ఫెస్ట్-23లో 'కల్కి' ప్రత్యేక కంటెంట్‌ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా దర్శకుడు నాగ్ అశ్విన్ ఈ చిత్ర విశేషాలను షేర్ చేసుకున్నారు.

"కల్కి' చాలా డిఫరెంట్ ఫిల్మ్. ఒక ప్రత్యేక ప్రపంచంలో జరిగే కథ. ఇందులో ఇండియా ఫ్యూచర్ సిటీలు ఎలా ఉండబోతున్నాయో ప్రేక్షకులు చూస్తారు. ఈ సినిమా కోసం ప్రతి అంశంపై లోతుగా ఆలోచించి, స్క్రాచ్ నుంచి అన్ని కొత్తగా డిజైన్ చేసి ఒక న్యూ వరల్డ్‌ని బిల్డ్ చేశాం. ప్రేక్షకులకు అది తప్పకుండా నచ్చుతుందని నమ్ముతున్నాను. ఇందులో వాడే టెక్నాలజీ, ఆయుధాలు, ప్రోప్స్, కాస్ట్యూమ్స్ ప్రతీదీ భారతీయ మూలంతో ముడిపడి అది భవిష్యత్‌లో ఎలా మార్పు చెందే అవకాశం ఉందనే అంశంపైన ప్రత్యేక శ్రద్ధ తీసుకుని డిజైన్ చేశాం. ఇందులో ఫ్యూచర్ ప్రభాస్‌ని చూస్తారు. కల్కి ట్రైలర్ విడుదల 93రోజుల తర్వాత ఉండొచ్చు అని నాగ్ అశ్విన్ అన్నారు.

## డెవిల్ నాకూ స్పెషలే..



ఎల్నాజ్ నొరౌజీ

'సేక్రేడ్ గేమ్స్'లో నటించి మంచి పేరు తెచ్చుకున్న నటి ఎల్నాజ్ నొరౌజీ. 'కాందహార్' చిత్రంతో హాలీవుడ్‌లో తెరంగేట్రం చేసి, పాపులర్ గెరార్డ్ బట్లర్‌తో స్క్రీన్‌ను షేర్ చేసుకుంది. తాజాగా కళ్యాణ్ రామ్ 'డెవిల్' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయ్యింది. ఈ సినిమా సూపర్ హిట్ టాక్‌తో బ్లాక్ బస్టర్ దిశగా పయనిస్తోంది.

ఈ సందర్భంగా హీరోయిన్ ఎల్నాజ్ నొరౌజీ మాట్లాడుతూ, 'ఇరాన్‌లో పుట్టి, జర్మనీలో పెరిగిన భారతీయ సినిమాల్లో నటించడం ఆనందంగా ఉంది. 'డెవిల్' సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులకి పరిచయం అయినందుకు చాలా గర్వంగా ఉంది.

ఈ సినిమాలో ఓ పాట ద్వారా స్పెషల్ అప్పియరెన్స్ ఇచ్చాను. మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాలో నా లుక్ చాలా స్పెషల్. నేను ఇంతక ముందు అలా ఎప్పుడు కనిపించలేదు. నాకు కూడా ఈ సినిమా ప్రత్యేకమే. నేను సినిమాలతో పాటు వెబ్ షోలు చేశాను. అలాగే పాడతాను కూడా. నేను పాడిన 2 పాటలు రీలిజ్ అయ్యాయి. 3వ పాట కూడా త్వరలో వస్తోంది. ప్రస్తుతం-నవాజుద్దీన్ సిద్ధిఖీతో 'సంగీన్', 'రాణీతి' అనే మూవీ జియో సినిమాలో విడుదలయ్యే సిరీస్‌లో నటిస్తున్నాను. నేను చేస్తున్న పాట 'హోహ' కూడా అదే ప్లాట్‌ఫార్మ్‌లో రిలీజ్ అవుతుంది' అని తెలిపింది.

## భిన్న కంటెంట్ సినిమా



దేవ్, ప్రియ చౌహాన్, సరిత ప్రధాన పాత్రలలో 'ప్రేమ పిపాసి' ఫేమ్ మురళి రామస్వామి దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'దీనమ్మ జీవితం'. వై.మురళి కృష్ణ, వై.వెంకటలక్ష్మీ, డి.దివ్య సంతోషి, బి సోనియా నిర్మించారు.

జనవరి 5న ఈ చిత్రం థియేటర్స్‌లో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ ప్రీ రిలీజ్ ట్రైలర్‌ని లాంచ్ చేసింది.

దర్శకుడు మురళి రామస్వామి మాట్లాడుతూ,'సందీప్ రెడ్డి వంగా 'యానిమల్' చిత్రం లాంటి రా ఫ్యామిలీ సినిమా 'దీనమ్మ జీవితం'. చాలా డిఫరెంట్ కంటెంట్‌తో వస్తున్న చిత్రమిది. మలయాళం, తమిళ పరిశ్రమలే కాదు తెలుగులోనూ కంటెంట్‌తో సినిమా చెప్పగలరని నిరూపించే చిత్రం' అని తెలిపారు. 'ఈ సినిమా మా అందరికీ మంచి విజయాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నాను. చాలా మంచి కంటెంట్‌తో వస్తున్న చిత్రమిది. ఖచ్చితంగా పెద్ద విజయాన్ని అందుకుంటుదనే నమ్మకం ఉంది' అని దేవ్ చెప్పారు. సమాజంలో జరిగే కథ అని నాయిక ప్రియ చౌహాన్ అన్నారు.



## మధ్య తరగతి జీవితాలకు ప్రతిబింబం

శివాజీ, వాసుకి ఆనంద్ సాయి ప్రధాన పాత్రలలో ఆదిత్య హాసన్ దర్శకత్వంలో రూపొందిన వెబ్ సిరీస్ '90". 'ఏ మిడిల్ క్లాస్ బయోపిక్' అనేది ట్యాగ్ లైన్. ఎంఎస్‌ఓపీ ప్రొడక్షన్స్ బ్యానర్ పై రాజశేఖర్ మేడారం నిర్మించారు. నవీన్ మేడారం సమర్పిస్తున్నారు. శనివారం మేకర్స్ ట్రైలర్‌ని గ్రాండ్‌గా రిలీజ్ చేశారు. హీరో శివాజీ మాట్లాడుతూ, 'ఇదొక ఎక్స్‌ట్రార్డినరీ వెబ్ సిరీస్. దర్శకుడు ఆదిత్య చాలా అద్భుతంగా తీశారు. నిర్మాత నవీన్ చాలా విజన్ ఉన్న టెక్నీషియన్. వాసుకి చాలా ప్రతిభ ఉన్న నటి. జనవరి 5 నుంచి ఈటీవిన్‌లో ఇది స్ట్రీమింగ్ అవుతుంది' అని తెలిపారు.

'ఇదొక మంచి వెబ్‌సిరీస్. ఇందులో ఓ మంచి పాత్ర పోషించాను. ఇలాంటి సిరీస్‌లో నటించే అవకాశం ఇచ్చిన దర్శక,నిర్మాతలకు కృతజ్ఞతలు' అని వాసుకి చెప్పారు. దర్శకుడు ఆదిత్య హాసన్ మాట్లాడుతూ,'రాజశేఖర్, నవీన్ మేడారం ఇద్దరూ బాగా సపోర్ట్ చేశారు. అద్భుతమైన నటీనటులు, సాంకేతిక నిపుణులు పని చేసిన సిరీస్ ఇది. అందమైన కథతో రూపొందిన ఈ సిరీస్ తప్పకుండా అందర్నీ మెప్పిస్తుందనే నమ్మకం ఉంది' అని తెలిపారు.

## 2023.. నా కెరీర్‌కి టర్నింగ్ ఇయర్



శ్రీతేజ్

'వంగవీటి, కథానాయకుడు, మహానాయకుడు, లక్ష్మీస్ ఎన్టీఆర్, అక్షర, ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం, ధమాకా, పరంపర, 9 అవర్స్, మంగళవారం' తదితర చిత్రాలతో, విభిన్న పాత్రలతో మంచి గుర్తింపు తెచ్చుకున్న నటుడు శ్రీతేజ్. ప్రస్తుతం పలు చిత్రాలలో నటిస్తున్నారు. అందులో పుష్ప2 కూడా ఉండటం విశేషం.

తాజాగా తన కెరీర్ గురించి మీడియాతో మాట్లాడుతూ, "మంగళవారం' ఘన విజయం సాధించి నేను చేసిన గురజ పాత్రకు మంచి పేరు తెచ్చిపెట్టింది. ఈ పాత్ర గురించి విన్నప్పుడు చాలా థ్రిల్ ఫీలయ్యాను. మరో కొత్త పాత్రను చేసే అవకాశం దొరికింది అని హ్యాపీగా ఫీలయ్యాను. సినిమా సూపర్‌హిట్ కావడంతో ఆ సంతోషం డబుల్ అయ్యింది. ఈ పాత్ర ఇచ్చిన దర్శక,నిర్మాతలు అజయ్ భూపతి, సురేష్, స్వాతికి, రవితేజ 'రావణాసుర'లో దేవరాజ్ వంటి మంచి రోల్ ఇచ్చిన సుధీర్‌వర్మ, నిర్మాత అభిషేక్‌కి, బాగా సపోర్ట్ చేసిన రవితేజకి, 'దళారి'లో నటించే ఛాన్స్ ఇచ్చిన నిర్మాత వెంకట్. దర్శకులు గోపాల్‌కి థ్యాంక్స్. 2023 నాకు చాలా సంతోషాల్ని ఇచ్చింది. 2024లో హీరోగా నేను నటిస్తున్న 'బహిష్కరణ' వెబ్‌సిరీస్ జీ5లో స్ట్రీమింగ్ కాబోతుంది. అలాగే మరో చిత్రం 'ర్యాంబో' కూడా రెడీ అవుతోంది' అని చెప్పారు.

## సంక్రాంతికే కింగ్ జాతర ఫిక్స్



కింగ్ నాగార్జున హీరోగా విజయ్ బిన్నీ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న మూవీ నా సామి రంగా. చాలా రోజుల తర్వాత నాగ్ నుంచి ఈ మూవీ రాబోతోంది. ఆషికా రంగనాథ్ ఈ చిత్రంలో హీరోయిన్ గా నటిస్తోంది. అల్లరి నరేష్, రాజ్ తరుణ్ కీలక పాత్రలలో కనిపించనున్నారు. ఇప్పటికే వారి క్యారెక్టర్స్ ని రివీల్ చేశారు. కమర్షియల్ కామెడీ అండ్ యాక్షన్ జోనర్ లో ఈ మూవీ రాబోతోంది.ఇదిలా ఉంటే ఈ సినిమా షూటింగ్ లేట్ కావడంతో సంక్రాంతి రేసు నుంచి తప్పుకుంటుందని అందరూ భావించారు. పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ లేట్ అయ్యే అవకాశం ఉంటుందని సంక్రాంతికి టార్గెట్ ఫిక్స్ చేసిన కష్టం అనే మాట వినిపించింది. అయితే తాజాగా ఈ మూవీ రిలీజ్ డేట్ ని చిత్ర యూనిట్ అఫీషియల్ గా ఎనౌన్స్ చేసింది. జనవరి 14న ప్రపంచ వ్యాప్తంగా నా సామి రంగా రిలీజ్ కాబోతున్నట్లు పోస్టర్ తో కన్ఫర్మ్ చేశారు.అలాగే నా సామి రంగా అంటూ సాగే టైటిల్ సాంగ్ ప్రోమో కూడా రిలీజ్ చేశారు. ఇప్పటికే మూవీ నుంచి వచ్చిన టీజర్, సాంగ్స్ ఆకట్టుకున్నాయి. టైటిల్ సాంగ్ కి 300 మంది క్రౌడ్ తో చిత్రీకరించారని సమాచారం. ఈ సాంగ్ కి దినేష్ మాస్టర్ కొరియోగ్రాఫ్ చేశారు. ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు. ఈ సాంగ్ 4:05 గంటలకి రిలీజ్ చేయనున్నారు. సాంగ్ లో కింగ్ నాగార్జున, అల్లరి నరేష్ లుంగీలు కట్టుకొని ఉంటే రాజ్ తరుణ్ క్యాజువల్స్ లో కనిపిస్తున్నాడు. ఈ మాస్ బీట్ కూడా ప్రేక్షకులకి కనెక్ట్ అవుతుందని భావిస్తున్నారు. మొత్తానికి నా సామి రంగా సినిమా రిలీజ్ డేట్ అఫీషియల్ కన్ఫర్మేషన్ తో సంక్రాంతి రేసులో మిగిలిన నాలుగు సినిమాలతో పోటీ పడటం ఖాయం అయిపోయింది. సోగ్గాడే చిన్ని నాయనా, బంగార్రాజు తరహా లోనే ఈ మూవీ కూడా కింగ్ నాగార్జున కెరియర్ బ్లాక్ బస్టర్ హిట్ అవుతుందని చిత్ర యూనిట్ భావిస్తోంది. ప్రసన్నకుమార్ కథలంటే ఎంటర్టైన్మెంట్ కి డోకా ఉండదనే అభిప్రాయం ఇండస్ట్రీలో ఉంది. ఈ సినిమాలో కూడా అలాంటి ఎంటర్టైన్మెంట్ కావాల్సినంత ఉందని టీజర్ తోనే క్లారిటీ వచ్చేసింది. శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్ పై శ్రీనివాస్ చిట్టూరి భారీ బడ్జెట్ తో నిర్మించిన ఈ సినిమా అతనికి ఎలాంటి రిజల్ట్ ఇస్తుందనేది చూడాలి.

## సలార్.. కలెక్షన్ల పరిస్థితి ఎలా ఉందంటే..



డార్లింగ్ ప్రభాస్ నుంచి ఫ్యాన్స్ కోరుకునే ఫుల్ మీల్స్ లాంటి సినిమాగా సలార్ ప్రేక్షకుల ముందుకి వచ్చి పాజిటివ్ టాక్ సొంతం చేసుకుంది. ఈ సినిమా ఇప్పటికే 600 కోట్ల వరకు సలార్ కలెక్షన్స్ రీచ్ అయ్యాయి. ఓవరాల్ గా 800 కోట్ల వరకు లాంగ్ రన్ లో ఈ మూవీ కలెక్ట్ చేసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. దీనికి కారణం ఇప్పటికి థియేటర్స్ కి ఆడియన్స్ వస్తూ ఉండటమే.దీంతో చాలా థియేటర్స్ బ్లాక్ చేసి డంకీకి ఎక్కువ మొత్తంలో ఇచ్చారు. అయితే ఈ సినిమా ఎవరేజ్ టాక్ తెచ్చుకోవడంతో పాటు వారం రోజుల్లోనే కలెక్షన్స్ చాలా వరకు డ్రాప్ అయ్యాయి. దీంతో డంకీ ఆడే థియేటర్స్ లో సలార్ ని రిప్లేస్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అక్కడ కలెక్షన్స్ వెల్లగా పుంజుకున్నాయి.లాంగ్ రన్ లో మరో 50 కోట్లు అయిన కలెక్ట్ చేసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. నైజాంలో ఇప్పటికే బ్రేక్ ఈవెన్ కలెక్షన్స్ ని సలార్ దాటేసింది. ఏపీలో కూడా దగ్గరకి వచ్చేసింది. పవర్ ఫుల్ యాక్షన్ ఎపిసోడ్స్ తో పాటు అదిరిపోయే కథ కూడా సలార్ తో ఉండటం వలన ఆడియన్స్ కనెక్ట్ అవుతున్నారు ఈ వీకెండ్ కూడా న్యూ ఇయర్ కూడా సలార్ కి కలిసివచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. తాజాగా రిలీజ్ అయిన కళ్యాణ్ రామ్ డెవిల్, రోషన్ కనకాల బబుల్ గమ్ సినిమాలు బాక్సాఫీస్ దగ్గర పెద్ద ప్రభావం చూపించే అవకాశం కనిపించడం లేదు. దీంతో మళ్ళీ వీకెండ్ సలార్ సినిమా వైపే ఆడియన్స్ మొగ్గు చూపించే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. బాహుబలి 2 తర్వాత ఆ స్థాయిలో కాకపోయిన ఫ్యాన్స్ ఎక్స్ పెక్టేషన్స్ కి రీచ్ అయ్యే విధంగా సలార్ మూవీ ఉండటం అందరూ హ్యాపీగా ఫీల్ అవుతున్నారు. ఇప్పుడు సలార్ 2 మూవీ కూడా డార్లింగ్ ఫ్యాన్స్ వెయిట్ చేస్తున్నారు. దానిని ఎప్పుడు ఎనౌన్స్ చేస్తారనేది క్లారిటీ రావాల్సి ఉంది.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.